నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY








సంపుటి : 13 సంచిక : 68 రంగారెడ్డి | ఆదివారం 05 జులై 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 05-07-2026 | Sunday | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy- Siddipet-Medchal-Jagityal-Vemulawada


## మిడ్జిల్ నాటిన మొక్క.. నేడు మహా వృక్షమైంది..

### సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగ వ్యాఖ్యలు



నిర్భయవార్త ప్రతినిధి : నాగర్ కర్నూల్:

2006 జులై 4న మిడ్జిల్ మండల ప్రజలు జడ్పీటీసీగా తనను ఆశీర్వదించారని, ఆనాడు మిడ్జిల్ ప్రజలు నాటిన మొక్క ఇవాళ పెద్ద వృక్షమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో కీలకమైన మిడ్జిల్ ప్రజలకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం 20 ఏళ్లు పూర్తైన సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్?లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. జడ్పీటీసీగా సువర్ణాక్షరాలతో ఒక చరిత్రను లిఖించిన రోజు 2006 జులై 4 అని గుర్తుచేశారు. ఆరోజు అది నా గెలుపు కాదని.. అది మిడ్జిల్ ప్రజల గెలుపు అన్నారు. జడ్పీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను మిడ్జిల్ ప్రజలు అక్కున చేర్చుకున్నారని నాది ఈ నియోజకవర్గం కాకపోయినా ఇక్కడి ప్రజలు నమ్మకంతో గెలిపించారన్నారు. ఆనాడు మీరు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. ఉరుములు ఉరిమినా, పిడుగులు పడ్డా నన్ను కలిసేందుకు వచ్చారు. ఉరుములు ఉరిమినా, పిడుగులు పడ్డా నన్ను కలిసేందుకు వచ్చారన్నారు.

**మిడ్జిల్?ను భట్టి దద్దత తీసుకోవాలి..**

తనను అక్కున చేర్చుకున్న మిడ్జిల్ మండలం రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మండలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. అందువల్లే ఈ మండలాన్ని దద్దత తీసుకుని అభివృద్ధి సక్షేమ పనులను సమన్వయం చేయాలని డిప్యూటీ

(మిగతా 3 లో..)

## జూలై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

ఢిల్లీ: నిర్భయవార్త ప్రతినిధి :



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయింది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై, ఆగస్టు 13వ తేదీ వరకూ కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా శనివారం ప్రకటించారు. పలు కీలక అంశాలపై ఈ సమావేశాల్లో చర్చలు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సిఫార్సు మేరకు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిమిత్తం ఉభయ సభలను ఆహ్వానించేందుకు ఆమోదం తెలిపారు. జులై 20 నుంచి ఆగస్టు 13 వరకూ జరిగే సమావేశాల్లో జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. నాలుగు వారాలపాటు సాగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో

(మిగతా 3 లో..)

## ప్రధాని మోదీకి బెదిరింపులు

ఢిల్లీ:నిర్భయవార్త ప్రతినిధి :




ఆస్ట్రేలియా పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీని చంపేస్తామని సోషల్ మీడియాలో బెదిరింపుల పోస్టులు రావడం తీవ్ర కలకలం రేపింది. మెల్ బోర్న్ మీట్స్ మోడీ కార్యక్రమంలో మోదీని చంపేస్తామని సోషల్ మీడియాలో బెదిరింపులు వచ్చినట్లుగా అక్కడి పోలీసులు ధృవీకరించారు. ఆ పోస్టు ఐపీ అడ్రస్‌ను గుర్తించిన పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ ఐపీ అడ్రస్ నుంచి ఎవరు ఈ బెదిరింపులకు పాల్పడ్డారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈనెల 9వ తేదీన మోడీ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో.. ఆయనకు ముందస్తు స్వాగతం పలుకుతూ ఆస్ట్రేలియా ఇండియన్ ఫౌండేషన్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఆ పోస్టుకు కౌంటర్‌గా నిందితులు బెదిరింపు పోస్టు పెట్టారు. దీంతో ఆస్ట్రేలియా ఫెడరల్ ఏజెన్సీ మోడీ పర్యటనకు మరింత భద్రతను కట్టుదిట్టం చేసే అవకాశం కనిపిస్తోంది.

## ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

### క్వింటాల్‌పై 13% ధర పెంపు

ఢిల్లీ: నిర్భయవార్త ప్రతినిధి :




ధర తక్కువగా ఉండటంతో కష్టాల్లో ఉన్న దేశవ్యాప్త ఉన్న ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. మార్కెట్‌లో ఉల్లి ధరల స్థిరీకరణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా, కేంద్ర బఫర్ స్టాక్ సేకరణ కోసం ఉల్లి కొనుగోలు ధరను ఏకంగా 13 శాతం పెంచుతూ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. తాజా సవరణతో ఉల్లి కనీస కొనుగోలు ధర ఇప్పుడు క్వింటాల్‌కు రూ. 2,125 కు చేరింది.

(మిగతా 3 లో..)

## రైతు భరోసా స్పీడప్..

### ఆరో ఎకరా రైతులకూ నిధులు విడుదల

నిర్భయవార్త ప్రతినిధి :, హైదరాబాద్:




తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శనివారం మరో అద్భుతమైన శుభవార్త అందించింది. వానాకాలం సాగు పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో, ఐదో విడత రైతు భరోసా నిధులను

(మిగతా 3 లో..)

## ఫామ్ హౌస్?లోనే కుంగి కృశించి పోవాలి..

### KCRపై రేవంత్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్

నిర్భయవార్త ప్రతినిధి :నాగర్ కర్నూల్:



బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కల మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అరుంధతి సినిమాలో పశుపతిని గొలుసులతో బంధించినట్లు కేసీఆర్?ను ఫాంహౌస్?లో ఈ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు గొలుసులతో బంధించారని ఇక ఆయన అక్కడే కుంగి కృశించి పోవాలి తప్ప అధికారం అనేది గతం అన్నారు. ప్రతిపక్ష నాయకుడి పదవి వస్తే ప్రజా సమస్యలపై మాట్లాడరట కానీ.. అధికారం ఇస్తే దోచుకునేందుకు మాత్రం బయటకు వస్తారట అని ఎద్దేవా చేశారు. తన రాజకీయ ప్రస్థానం 20 ఏళ్లు పూర్తైన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్?లో శనివారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో సీఎం పాల్గొని మాట్లాడారు.

**పాలమూరు బిడ్డ పరిపాలనకు పనికిరాడా?:**

తనకు అనుభవం లేదని చాలా మంది నన్ను అవహేళన చేశారని సీఎం మండిపడ్డారు. దొరలకు సమస్యలపై అవగాహన ఉండకపోవచ్చు కానీ పేదల మధ్య పెరిగిన నాకు సమస్యలు తెలియదా? తట్టపనికి, మట్టిపనికి మనమే బిడ్డలు కావాలి కానీ పరిపాలనకు పాలమూరు బిడ్డ పనికిరారా? ఇలాంటి దురహంకారాన్ని బొంద పెట్టాల్సిన బాధ్యత ఇక్కడి ప్రజలపై ఉందన్నారు. అహంకారానికి కూడా ఓ హద్దు ఉంటుందన్నారు. అహంకారం, అహంభావం పేట్రేగిపోయి గద్దరన్నను గడీల ముందు నాలుగు గంటలు ఎర్రటి ఎండలో కుర్చోబెట్టిన వ్యక్తిని మనం క్షమించాలా? గద్దర్?ను ఎండలో నిలబెట్టినా కేసీఆర్?ను ఉరేసినా తప్పులేదన్నారు.

**ప్రజాపాలన ఎందుకు పోవాలి:**

ప్రజాపాలన పోవాలని, పాపాల భైరవుడు మళ్లీ రావాలని కేసీఆర్ కొడుకు కేటీఆర్, ఆయన అల్లుడు హరీశ్ రావు గద్దల్లా ఉర్లమీద పడి అంటున్నారని సీఎం మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో తప్పులను, అబద్ధాలను ప్రజలు క్షమించారు. కానీ రాష్ట్రం వచ్చాక పదేళ్లలో చేసిందేంటి? ఇసుక దోపిడీకి అడ్డువచ్చిను.

(మిగతా 3 లో..)

## కవిత 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు బిగ్ షాక్..

### పార్టీ పేరు మార్చుకోవాలని ఈసీ లేఖ

### టీఆర్ఎస్ పేరుపై న్యాయపోరాటానికి సిద్ధమన్న కవిత




నిర్భయవార్త ప్రతినిధి :హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ అంశంలో ట్విస్టుల మీద ట్విస్టులు నమోదు అవుతున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన (౧=సా)' పేరుతో ప్రజల్లోకి వెళ్తోన్న కవితకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా బిగ్ షాక్ ఇచ్చింది. తన పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన' (౧=సా) గా నామకరణం చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం కవిత ఈసీకి దరఖాస్తు చేసుకోగా ఈ పేరుపై సుమారు వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని అందువల్ల మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సర్పించాలని ఈసీ తాజాగా కవితకు లేఖ రాసింది. ప్రత్యామ్నాయ పేర్లు 15 రోజుల్లోగా తమకు పంపకపోతే పార్టీ నమోదు దరఖాస్తును ఎలాంటి తదుపరి సమాచారం ఇవ్వకుండా మూసివేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు జూన్ 23న కవితకు సీఈసీ పోస్టు ద్వారా లేఖను పంపించినట్లు సమాచారం.

(మిగతా 3 లో..)

## 'మగవాళ్లను చంపేయడం ఎలా?' ఎం 'భార్యను బొందపెట్టడం ఎలా?'..

### సోషల్ మీడియాలో వింత వార్




వైరల్ న్యూస్: నిర్భయవార్త ప్రతినిధి :

ఇటీవలి కాలంలో క్రైమ్ స్టోరీలు, సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలకు ఆదరణ పెరుగుతోంది. అయితే ఇవి సినిమాల వరకే పరిమితం అయితే పర్వాలేదు. కానీ కొన్ని సినిమాలు సమాజంలో జరుగుతున్న నేరాలకు మార్గదర్శకంగా మారుతుంటే

(మిగతా 3 లో..)

నిర్భయవార్త

సంపాదకీయం

ఆదివారం 05 జులై 2026

# అల్లూరి ఆదర్శంగా...

మాతృదేశ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు (శ్రీరామరాజు). 1922–24 మధ్య ఆయన నాయకత్వంలో సాగిన పోరు ఒక కెరటమై ఉప్పొంగింది. అల్లూరిలో నరనరాన సామ్రాజ్యవాద వ్యతిరేకత ఉంది. 'బ్రిటీష్ సామ్రాజ్యవాదీ! ఈ దేశాన్ని వదిలి వెళ్లు' అని గర్జించాడు. మాతృదేశ విముక్తిని దేశభక్తిగా చాటుకున్నాడు. అనేక కష్టాలకోర్చి దేశంలో అనేక ప్రాంతాలు కాలి నడకన పోయి పరిస్థితులు పరిశీలించి ఆకళింపు చేసుకున్నాడు. స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా కఠోర శ్రమ, నియమబద్ధ జీవితం అలవర్చుకున్నాడు. గిరిజనులు, పేదల కష్టాలను కళ్లారా చూసి చలించిపోయాడు. కేవలం చలించి మిన్నకుండటం కాకుండా కార్యాచరణకు ఉపక్రమించాడు. బాధలు అనుభవిస్తున్న, దోపిడీకి గురవుతున్న జనం పట్ల జాలి, కరుణ, ప్రేమ, వాత్సల్యం చూపించాడు. వారికి చేరువయ్యాడు. వారిలో ఒకడయ్యాడు. సాయం చేయడం, చిన్న చిన్న చిట్కాలతో ఆకు పసర్ల వైద్యం, అక్షరాలు నేర్పడం, చెడు అలవాట్లు మానేయాలని బోధించడం వంటివి చేశాడు. మద్యం మాన్పించి మత్తు వదిలించి తాము చేస్తున్న శ్రమ, గురవుతున్న లైంగిక దోపిడీ, భరిస్తున్న అవమానాలు, చిత్రహింసలపై తిరుగుబాటు బావుటా ఎగురవేయించాడు. గిరిజనుల పల్లె పండుగలు, వనదేవతల ఆరాధన, సాంస్కృతిక జీవనంతో మమేకమై వారిని ఐక్యపరిచాడు. ఆధిపత్య సామాజిక కులంలో పుట్టినా అణగారిన ఆదివాసుల విముక్తే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేశాడు. అమాయక సామాన్య ప్రజలను పోరాటానికి సమీకరించి అసమాన పోరాట యోధులుగా తీర్చిదిద్దాడు. మట్టి నుంచి మాణిక్యాల్లా విప్లవకారులను తయారు చేశాడు. విప్లవ శంఖం పూరించాడు. 1917లో లెనిన్ సారథ్యంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన సోవియట్ విప్లవ ప్రభావం, ప్రప్రథమ సోషలిస్టు రాజ్య వెలుగు కిరణాల కాంతితో ప్రభావితమై క్రాంతికారుడయ్యాడు. ఆదివావాసులకు జన్మత: అడవిపై ఉన్న హక్కులను, చట్టాలను వివరించాడు. కోల్పోయినవాటిని తిరిగి పొంది కాపాడుకోవాల్సిన కర్తవ్యాన్ని బోధించాడు. దోపిడీదారుల పట్ల తల వంచని గిరిజనులను సమీకరించి, సమైక్యపరిచి ధీరత్వం, మనోధైర్యంతో తెగించి పోరాడేలా బోధించాడు. ధిక్కార స్వరంతో గర్జించేలా చేశాడు. బ్రిటిష్ ప్రభుత్వ, కాంట్రాక్టర్ల దోపిడీకి, దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు, స్త్రీలను గురి చేస్తున్న చిత్రహింసలకు వ్యతిరేకంగా ఇక గాంధీజీ మార్గం కాదని ప్రజా సాయుధ ప్రతిఘటన, తిరుగుబాటు అవసరమని భావించాడు. దేశంలోని అనేక విప్లవ సంస్థలు, విప్లవకారుల అనుభవాలు స్వీకరించాడు. రాళ్లు, కర్రలు, బాణాలతో మాత్రమే శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించలేమని నిర్ణయానికి వచ్చాడు. ఆయుధాలు సంపాదించడం కోసం ప్రజల భాగస్వామ్యంతో ప్రయత్నించాడు. పోలీస్ స్టేషన్లపై దాడికి వస్తున్నామని గుండె ధైర్యంతో సాహసోపేతంగా మిరపకాయ టపా పేరుతో ముందే వర్తమానం పంపేవాడు. స్వాధీనం చేసుకున్న ఆయుధాల లెక్కలు రాసి మరీ ఇచ్చేవాడు. విప్లవకారుల ధీరత్వంతో జయజయ ధ్వానాలతో దండయాత్రలా కొనసాగించాడు. బ్రిటిష్ అధికారుల గుండె గుభేల్ మనిపించాడు. స్త్రీలు, పిల్లలు, వృద్ధుల పట్ల జాలి, ప్రత్యేక శ్రద్ధ కనపర్చాడు అల్లూరి. పోరాటంలో మొదట్లో విజయాలతో పాటు రాను రాను అపజయాలు ఎదురయ్యాయి. తోటి సహచరులు కొందరు పోరులో ఒరిగిపోయారు. ఒకరిద్దరు ముఖ్యులే ద్రోహులుగా మారి లొంగిపోయారు. అయినా నాయకుడైన అల్లూరి నిరుత్సాహపడలేదు. కుంగిపోలేదు. ప్రజల పరాక్రమంతో ముందుకే పోయాడు. బ్రిటిష్ పాలకులు వందల ఎకరాల భూమి, లక్షల రూపాయల డబ్బు, రాజ్యం, పాలనాధికారం లాంటి ఎరలు, కుత్సిత ఆశ ప్రలోభాలు చూపినా లొంగిపోలేదు. అమ్ముడుపోలేదు. ప్రాణం పోతుందని తెలిసినా వెన్ను చూపలేదు. వృద్ధురాలైన కన్న తల్లి 'నాయనా ఇక ఇంటికి రా...' అని కన్నీటితో వేడుకున్నా కరిగిపోలేదు. కర్తవ్య దీక్ష, ఆశయ సాధన పైచేయి సాధించే మనోనిబ్బరం, దృఢత్వంతో వ్యవహరించాడు. నాయకత్వ స్థానంలో ఉండి తనని నమ్ముకున్న ప్రజలకు ద్రోహం చేసేలా మానసిక దుర్బలత్వానికి గురవలేదు. సరైన నాయకుని లక్షణాన్ని నిరూపించుకున్నాడు. అత్యున్నత త్యాగమైన ప్రాణ బలిదానానికే సిద్ధపడ్డాడు. పిరికిపందగా లొంగిపోలేదు. పోరాటం తీవ్ర కష్టాల్లో, చిక్కుల్లో చిక్కుకున్నపుడు ప్రజలు చిత్రహింసలకు గురవుతున్నప్పుడు, గూడాల గృహ దహనాలు కొనసాగుతున్నప్పుడు తన బలిదానం ఎత్తుగడతో ప్రజల రక్షణకే ప్రాధాన్యమిచ్చాడు. అసలు సిసలు పోరాట యోధుడుగా అమరుడయ్యాడు. ప్రజల కోసం ప్రజా ఉద్యమాల్లో పని చేసే కార్యకర్తలందరికి విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు నుండి పై లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలి. స్ఫూర్తి పొందాలి. కేంద్ర, రాష్ట్ర పాలకులు సామ్రాజ్యవాదులకు దాసోహం కావడం, అడుగులకు మడుగులొత్తడం, దేశ ప్రజల ప్రయోజనాలు దెబ్బ తీయడం సిగ్గు చేటు. ఆదివాసుల అటవీ సంపదను, హక్కులను కాపాడాలి. దేశ సంపదను అంబానీ, అదానీ ఇతర స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు లూటీ చేయడం మానాలి. గిరిజనులు, దళితులు, అణగారిన తరగతులు, స్త్రీలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. సామాజిక న్యాయం పీక నొక్కడం కాకుండా కాపాడాలి. ప్రశ్నకు, ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేయడం కాదు. స్వేచ్ఛ కల్పించాలి. సామాజిక అంతరాలు, అసమానతలు పోగొట్టాలి. అల్లూరి విగ్రహాలకు దండలు వేసి కీర్తించి దండాలతో సరిపెట్టడం సరికాదు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు కపటత్వంతో నిర్వహించడం కాదు. గాడ్సేలను, సావర్కర్ లను ఊరేగిస్తూ గాంధీని మరోసారి హత్య చేయడం కాకుండా మత సామరస్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడాలి. విద్యార్థులు, యువజనులు అల్లూరి, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, కన్నెగంటి హనుమంతు, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఝాన్సీలక్ష్మి, సుభాష్ చంద్రబోస్, కొమరం భీమ్, అష్ఫుల్లా ఖాన్, అంబేద్కర్, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారిని ఆదర్శంగా 'రియల్ హీరోలు–గా చూడాలి. వారి జీవిత చరిత్రలు పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేయాలి. వారి ఆదర్శాలను, త్యాగాలను అలవర్చుకోవాలి. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రత కల్పించే సమాజం, మెరుగైన జీవనం కోసం అల్లూరి స్ఫూర్తితో పోరాడాలి. లక్షల మందిని బలి తీసుకుంటున్న అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధాలను వ్యతిరేకించాలి. శాంతి కోసం నిలబడాలి.

# తెగనమ్మడమే లక్ష్యమా?

స్వాతంత్ర్యానంతరం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ప్రభుత్వరంగ సంస్థలు (పీఎస్‌యూ) మరోసారి కేంద్ర ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానానికి బలికావడం ఆందోళన కలిగిస్తోంది. లాభాల్లో కొనసాగుతున్న, దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ)లో సుమారు రూ.10 వేల కోట్ల విలువైన వాటాలను విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం ప్రభుత్వ రంగ సంస్థల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.




ఇదొక్కటే కాదు, హిందుస్తాన్ జింక్, ఐడిబిఐ బ్యాంక్, ఎన్‌హెచ్‌పీసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా వాటాల విక్రయ ప్రక్రియ వేగవంతమవుతుండటం, ప్రభుత్వ ఆర్థిక విధానాల అసలు దిశ ఏమిటన్న చర్చకు దారితీస్తోంది. దేశ నిర్మాణంలో ప్రభుత్వరంగ సంస్థలు పోషించిన పాత్ర గొప్పది. ఉక్కు కర్మాగారాల నుంచి చమురు కంపెనీలు, విద్యుత్ ఉత్పత్తి నుంచి రైల్వేలు, బ్యాంకింగ్ నుంచి బీమా వరకు దేశ పారిశ్రామిక ఆర్థిక పునాదులను నిర్మించింది, నిలబెట్టిందీ ప్రభుత్వ రంగమే. ప్రైవేట్ పెట్టుబడిదారులు ముందుకు రాని రంగాల్లో కోట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి బాటలు వేసింది. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలకు, లక్ష?లాదిమంది యువతకు స్థిరమైన ఉపాధిని కల్పించింది. లాభం మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా ప్రభుత్వ రంగ సంస్థల లక్ష్యంగా నిలిచింది. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం తాజాగా మరిన్ని సంస్థల్లో వేల కోట్ల రూపాయల విలువైన వాటాలను కారుచౌకగా కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో మొత్తం ఎనిమిది కీలక ప్రభుత్వ సంస్థలను తాజాగా గుర్తించింది. ఎల్‌ఐసి వాటాల విక్రయం ద్వారానే సుమారు రూ.10 వేల కోట్లు, హిందుస్థాన్ జింక్ ద్వారా మరో రూ.5 వేల కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐడిబిఐ బ్యాంకులో మెజారిటీ వాటాల విక్రయానికి కూడా ప్రభుత్వం కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డిజిన్వెస్ట్‌మెంట్ పేరుతో ప్రభుత్వ వాటాలను క్రమంగా తగ్గించడం కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు; అది ప్రభుత్వ పాత్రను కూడా మార్చే ప్రక్రియ. ప్రభుత్వానికి చెందిన వాటాలను విక్రయించడం ద్వారా తక్షణ ఆదాయం లభించవచ్చు. కానీ ఏటా డివిడెండ్లు, పన్నులు, ఉద్యోగాలు, వ్యూహాత్మక నియంత్రణ రూపంలో వచ్చే దీర్ఘకాలిక ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు ఎల్‌ఐసీ దేశంలో కోట్లాది కుటుంబాలకు భద్రత కల్పించిన సంస్థ ఇది. క్లెయిమ్‌ల పరిష్కారంలో ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ రికార్డు వున్న సంస్థగా గుర్తింపు పొందింది. కేంద్ర ప్రభుత్వానికి ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయల డివిడెండ్లు చెల్లించే ఈ సంస్థను తాత్కాలిక ఆదాయం కోసం వాటాల రూపంలో విక్రయించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతోంది. ఒకప్పుడు పారిశ్రామిక అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలిచిన ఐడిబిఐ, తర్వాత వాణిజ్య బ్యాంకుగా మారింది. ఇప్పుడు దానిలో ప్రభుత్వ, ఎల్‌ఐసీ వాటాలను విక్రయించేందుకు వరుస ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్థిరమైన ఆదాయాన్నిచ్చే లాభదాయక సంస్థల్లో వాటాలను వదులుకోవడం దీర్ఘకాలంలో ప్రభుత్వ ఆదాయానికి నష్టదాయకమని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. హిందుస్తాన్ జింక్, ఎన్‌హెచ్‌పీసీ, కోల్ ఇండియా వంటి సంస్థలు, విద్యుత్, బొగ్గు, ఖనిజాలు వంటి రంగాలు దేశ ఆర్థిక స్వావలంబనకు పునాదులు. ఈ రంగాల్లో ప్రభుత్వ నియంత్రణ బలహీనపడితే దీర్ఘకాలంలో ధరల నియంత్రణ, వనరుల వినియోగం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ వంటి అంశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రపంచ అనుభవం కూడా ఇదే చెబుతోంది. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, సింగపూర్, నార్వే వంటి దేశాలు వ్యూహాత్మక రంగాల్లో ప్రభుత్వ యాజమాన్య సంస్థలను బలోపేతం చేస్తున్నాయి. చైనా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రపంచస్థాయి దిగ్గజాలుగా తీర్చిదిద్దింది. కానీ భారతదేశంలో మాత్రం లాభాల్లో ఉన్న సంస్థలనే క్రమంగా విక్రయించే దిశగా అడుగులు వేయడం శోచనీయం. ప్రభుత్వ రంగ సంస్థలు కేవలం ఆర్థిక ఆస్తులు కావు; అవి దేశ సామాజిక భద్రత, ప్రాంతీయ సమతుల్యత, ఉపాధి, ప్రజా సంక్షేమానికి పునాదులు. వాటిని బలోపేతం చేయడం, ఆధునీకరించడం, పారదర్శకత పెంచడం, సమర్థతను మెరుగుపరచడం ప్రభుత్వ బాధ్యత. బడ్జెట్ లోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం కంటే, వాటి సామర్థ్యాన్ని పెంచి మరింత ఆదాయాన్ని సృష్టించే మార్గాలను అన్వేషించడం సముచితం. ప్రభుత్వ సంస్థలు దేశ ఖజానాకు ఏటా లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ, వాటి పరిమాణాన్ని కుదించడం, వాటాలను అమ్మడం వల్ల దేశంలో ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. దేశ ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక భద్రత, సామాజిక బాధ్యత, ప్రజల విశ్వాసం అనే ఈ నాలుగు స్తంభాల మీదే ప్రభుత్వ రంగ వ్యవస్థ నిలిచి ఉంది. వీటిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత కూడా.

# మహా ద్రోహం : దొరికిపోయిన దొంగలు

భారతీయ జనతా పార్టీ, ఉత్తరప్రదేశ్ లోని ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఎంత తీవ్రంగా తంటాలు పడినప్పటికీ హిందూత్వ కూటమికి సంబంధించిన ఒక పెద్ద కుంభకోణం బద్దలైంది. గత రెండున్నర దశాబ్దాలుగా ఏదైనా రాసుకోగల ఒక ఖాళీ చెక్కు కాగితంలా సంఘ పరివార్ అతి పెద్ద రాజకీయ పథకం ఏదైతే నడిపించిందో...అది అంతిమంగా వారికి అతి పెద్ద తలవంపు తతంగంగా పరిణమించింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దాని సైద్ధాంతిక సేవాశక్తుల దొంగతనం గురించి, నిధుల గల్లంతు గురించి అధికార వర్గాలలో గుసగుసలు సాగుతుండేవి. ఇక ఇప్పుడది నిస్సందేహంగా రుజువైపోయింది. అయోధ్య రామ మందిరం మూల విరాట్ల కోసం సమర్పించిన నిధులు, విలువైన ఆభరణాలు ఎప్పటికప్పుడు క్రమపద్ధతిలో కొల్లగొట్టబడ్డాయి. ఈ నిరంతర దొంగతనాలను పట్టించుకోకపోవడం, దాచిపెట్టడం కూడా 'సిట్' కొంత వివరంగానే పేర్కొన్నది. ఆ 'సిట్'ను కూడా జరిగిన తప్పులు, అనివార్య పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమించవలసి వచ్చింది. చోరీకి గురైన కొంత సొత్తును తిరిగి రాబట్టడం ప్రాథమికంగా పూర్తయిందని కూడా మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే అంత దారుణమైన నేరస్త చర్య ఇంత దీర్ఘకాలం పాటు జరుగుతుంటే ఎవరూ గమనించకపోవడం ఎలా సాధ్యమైందన్నదే ఇప్పటికీ స్పష్టంగాని విషయం. 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్'లో పైస్థాయి వారికి తెలియకుండా ఇది సాధ్యపడి వుంటుందా అనేది మరో ప్రశ్న.




### విశ్వాసాలపై వేటు

దేవుడికి సమర్పించిన నగదు, నగలు దొంగతనం చేయడమే ఒక తీవ్రమైన విషయం. అయితే కోట్లాది మంది భక్తుల నమ్మకాలను దెబ్బ తీయడం అంతకన్నా తీవ్రమైన అంశం. రామ జన్మ భూమి ఉద్యమ చరిత్ర ఇప్పుడు స్పష్టంగా బోధపడుతున్నది. భారత్ వంటి దేశంలో ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దడంలో ఇంకా చెప్పాలంటే రాజకీయాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంలో విశ్వాసానికి గల స్థానాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు. ఒక విధంగా చెప్పాలంటే బిజెపి దాని హిందూత్వ ధర్మానికి రామజన్మ భూమి ఉద్యమం ఒక వేగుచుక్కలా పనిచేసింది. మున్నెన్నడూ ఎరగని స్థాయిలో– రాజకీయ ఎన్నికల లబ్ధి కోసం ప్రజల మత భావాలనూ చిట్టచివరి బొట్టు దాకా దుర్వినియోగపర్చడం గడచిన కాలపు ప్రప్రధాన లక్షణం. ఆర్.ఎస్.ఎస్ తో పాటు విశ్వ హిందూ పరిషత్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఆఖరుకు అత్యున్నత న్యాయ వ్యవస్థ కూడా ఈ దారుణ పరిణామాలకు బాధ్యత నుంచి తప్పించుకోలేవు. ఆలయ భూమిని స్వాధీనంలోకి తెచ్చుకోవడమే విధ్వంసకాండ ద్వారా జరిగిందనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తన ఉత్తర్వులో పొందుపర్చారు. ఈ ఉత్తర్వు మోసపూరిత స్వభావం, పచ్చి పరస్పర వైరుధ్యాలు మాలో చాలా మందిమి ప్రత్యేకించి వామపక్షం వ్యాఖ్యానించేలా చేశాయి. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ న్యాయ వివాదానికి ముగింపు పలకడం జరిగినా న్యాయమైతే లభించలేదు. ఆఖరుకు జస్టిస్ చంద్రచూడ్ కూడా తన ఉత్తర్వును న్యాయపరమైన రాజ్యాంగ సూత్రాల ప్రాతిపదికన సమర్థించుకోలేకపోయారు. అందువల్లనే ఆయన దైవ సంకల్పం జోక్యంతో ఆ భూమి యాజమాన్యాన్ని ఎవరైతే విధ్వంసకులో వారికే కేటాయించినట్టు సమర్థించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ట్రస్టు ఏర్పాటుకు సుప్రీంకోర్టు దారిచూపించి. ట్రస్టు ఏర్పాటుకు సహకరించాలనీ, ఆలయ నిర్మాణం నిర్వహణ బాధ్యతలు అది స్వతంత్రంగా చేసేలా చూడాలని సుప్రీంకోర్టు నిర్దిష్టంగా ఆదేశించింది.

### సర్వం మోడీగా...

అయితే మోడీ ప్రభుత్వంలో స్వతంత్రత అనేది కేవలం ఒక భ్రాంతి అని స్వతంత్ర పరిశీలకులు ఎవరికైనా తెలుసు. స్వయం ప్రకటిత స్వయం సేవకుడు ప్రధాన మంత్రిగా వుండగా బొత్తిగా పొసగని పదం అది. ఆర్.ఎస్.ఎస్ కే ప్రప్రధాన కేంద్ర పాత్ర అనేది నిస్సందేహంగా నిజం. కొంతమంది పరిశీలకులు వ్యాఖ్యానించినట్టుగా దానిలో పని విభజన పద్ధతి వుంటుంది. అలాంటి పని విభజనలతో వేతనాలు, దాని ప్రయోజనాలు వి.హెచ్.పి కి ప్రాప్తించాయి. అదే రామ జన్మభూమి ఉద్యమానికి అగ్రభాగాన వుండి నాయకత్వం వహించింది. అందువల్ల ట్రస్టు ఏర్పాటు తీరు ఎలా జరిగి వుంటుందనేది ఎవరైనా ఊహించవచ్చు. వారే ఎంపిక చేసిన సభ్యులలోనూ కేంద్ర ప్రభుత్వం తరపున వున్నది జ్ఞానేశ్ కుమార్, అంటే ప్రస్తుత ప్రధాన ఎన్నికల అధికారి. ఎన్నికల సంఘం ఈ సమయంలో బిజెపి తో జట్టు కట్టడానికి కారణమేమిటో దీన్ని బట్టే తెలుస్తుంది. ఆర్.ఎస్.ఎస్, బిజెపి ల జోక్యం కేవలం ట్రస్టు ఏర్పాటుకే పరిమితం కాలేదు. ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజారోహణం జ్ఞాపకం చేసుకుంటే అన్నీ స్వయంగా ప్రధాని చేతుల మీదుగానే జరిగాయి. ఆమూలాగ్రం మతపరమైన వేడుకలో నరేంద్ర మోడీ ప్రధాన పాత్ర కొంతమంది శంకరాచార్యలతో సహా ఆక్షేపణలను ఎదుర్కొన్నది. 12 ఏళ్ల మోడీ పాలన విజయాలలో కచ్చితంగా అయోధ్య భవ్య రామమందిర నిర్మాణం వుంటుంది. ప్రధానమంత్రి అనే ఒక వ్యక్తిలోనే మత విశ్వాసాధిపతి, రాజకీయాధిపతి పాత్రలు సమ్మిళితమైనట్టు చూపించడానికి అలాంటి అభివర్ణన అచ్చంగా సరిపోతుంది.

### మౌన నరేంద్రుడా?

అయితే ఇప్పుడు ప్రధానమంత్రి మౌన ముద్ర దాల్చారు. ఆఖరుకు తన 'ఎక్స్' వేదిక ద్వారా కూడా ఆయన ఈ దొంగతనంపై విచారం వ్యక్తపర్చలేదు. ఏమైనా ప్రస్తుత దారుణ ఘటన అంతకన్నా తీవ్రమైంది. 2020 లోనే ఇంకా ఆలయ నిర్మాణం మొదలు కాకముందే ఒక ఆడిట్ నివేదిక ఈ కార్యక్రమం ఖాతాల తీరును తప్పు పట్టినట్టు చెబుతున్నారు. ఆయన పాలనలో పరిపాటిగా మారిన మరికొన్ని లక్షణాలు కూడా కనిపించాయి. అవే పారదర్శకత, జవాబుదారీతనం బొత్తిగా లోపించడం. దీన్ని తొక్కి పట్టేందుకు బడా మీడియా ఎంతో అవస్థ పడినా ఆ నివేదికలు బయిటకు రానే వచ్చాయి. అక్కడ ఎలాంటి పర్యవేక్షణా వ్యవస్థ లేదని స్పష్టమైపోయింది. నిందితులలో ఎవరికీ న్యాయపరమైన సహాయం అందకూడదని ఇప్పుడు అయోధ్య బార్ అసోసియేషన్ పైకప్పులు అదిరిపోయేలా ప్రకటిస్తున్నది. విపరీతమైన ఈ సంఘటనా క్రమం గతంలో కొద్దిపాటి సణుగుడుగానైనా వినిపించలేదు. దొంగతనాన్ని దాచిపెట్టడం కోసం సిసి టివి కెమేరాలు కూడా మూసివేసినట్టు ఇప్పుడు బయిటపడింది. అత్యున్నత స్థాయిలో చేతులు కలపకపోతే ఇవన్నీ జరిగి వుంటాయా రాష్ట్ర ప్రభుత్వం మొదట ఈ కథనాలను కొట్టిపారేయాలని చూసింది. అయితే తర్వాత పోలీసులను కొంతవరకూ రంగంలోకి దింపడం, 'సిట్'ను ఏర్పాటు చేయడం అనివార్యమైంది. అయితే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి స్వయంగా ఈ ట్రస్టుతో అతి సన్నిహితంగా ముడిపడి వున్నారు గనక అధికారులు జరిపే విచారణ దేనికీ విశ్వసనీయత వుండదు. కనక కోట్లాది మంది భక్తుల ఏ విశ్వాసం పేరిటనైతే బిజెపి ఎన్నికలలో విజయం సాధించిందో...వారి విశ్వాసాలను గౌరవించి తక్షణమే ఒక న్యాయ విచారణకు ఉత్తర్వునివ్వాలి. చట్టబద్ధ పాలన, మన రాజ్యాంగం ప్రకారం తీసుకోవలసిన కనీస చర్య ఇది.

# మిడ్జిల్ నాటిన మొక్క.. నేడు మహా వృక్షమైంది..

(మొదటి పేజీ తరువాయి)

సీఎం భట్టి విక్రమార్కను ఆదేశించారు. ఇది డార్క్ మండలం కాదని ఈ ప్రాంత ప్రజలకు వెలుగు రేఖలు వచ్చాయని ప్రభుత్వ లెక్కల్లో తేలాలని సూచన చేశారు. తన 20 ఏళ్ల ప్రజాజీవితంలో ఏ ఒక్కరోజు సెలవు తీసుకోలేదని ప్రతిపక్షంలో ఉంటే ప్రజాసమస్యలపై పోరాటం చేశాను. అధికారంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించానన్నారు. అలాగే దీర్ఘకాలికంగా పట్టి పీడిస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించానన్నారు. 40 ఏళ్ల వర్గీకరణ అనే రావణకాష్టాన్ని తనకు అవకాశం వచ్చిన వెంటనే పరిష్కారం చూపించానన్నారు. అలాగే 100 ఏళ్ల బీసీ సమస్యకు జనగణనతో పరిష్కారం చూపించానన్నారు.

**కేసీఆర్‌కు ఉరేసినా తప్పులేదు..**

అనుభవం లేదని నన్ను చాలా మంది అవహేళన చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన నన్ను అన్ని కులాలు, మతాలు, అక్కున చేర్చుకున్నాయి. పేదల సమస్యలు చూసుకుంటూ పెరిగాను. వ్యవసాయం తెలుసు. భూమికి, విత్తనానికి ఉన్న బంధం ఏంటో పరిపాలన చేసే వాడికి ఉండాల్సిన అవగానతోనే గ్రామంలో పెరిగానన్నారు. గ్రామీణ సమస్యలు గడీల్లో ఉన్న దొరలకు తెలియకపోవచ్చు. కానీ గ్రామంలోని సమస్యలు పరిష్కారం అయితేనే రాష్ట్ర సమస్యలు పరిష్కారం అయినట్లు ఉన్నారు. పాలమూరు ప్రజలు పరిపాలనకు పనికిరారా? తట్టపనికి, పార, పలుగు పనికి పాలమూరు బిడ్డ కావాలి కానీ పరిపాలనకు మాత్రం పాలమూరు బిడ్డ వద్దనే దురంహంకారాన్ని బొందపెట్టాల్సిన బాధ్యత ఇక్కడి ప్రజలపై ఉందన్నారు. అహంకారానికి కూడా ఓ హద్దు ఉంటుంది. అహంకారం, అహంభావం పెట్రేగిపోయి గద్దరన్నను గడీల ముందు నాలుగు గంటలు ఎర్రటి ఎండలో కుర్చోబెట్టిన వ్యక్తిన మనం క్షమించాలా? గద్దర్‌ను ఎండలో నిలబెట్టినా కేసీఆర్‌ను ఉరిశిక్షణ వేసినా తప్పులేదన్నారు.'నా వల్ల ఎవరికీ కష్టం నష్టం రావొద్దనేదే నా ఆలోచన. ఆనాడు నాపై జడ్పీటీసీగా పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి రబ్బానీకి ఈనాటి ప్రభుత్వంలో ఏదో ఒక మంచి బాధ్యత ఇస్తామన్నారు. ఈ మేరకు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ నేతలను ఆదేశించారు.

# జూలై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశాలు ప్రారంభమయ్యేనాటికి పార్లమెంట్లో పార్టీల బలాబలాలు మారే అవకాశం కనిపిస్తోంది. అంతర్గత విభేదాలు, డీఎంకే – కాంగ్రెస్ మధ్య పెరుగుతున్న దూరం, ఉద్ధవ్ థాకరే శివసేన నుంచి ఎంపీల నిష్క్రమణ వంటి అంశాలు సభ స్వరూపాన్ని మార్చనున్నాయి. సభలో చీణూ కూటమి బలం మరింత పెరిగే సూచనలు కనిపిస్తుండగా.. INDIA కూటమి బలం తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీలు »NCP పార్టీలో విలీనం కావడం, అలాగే ఉద్ధవ్ సేనకు చెందిన ఆరుగురు ఎంపీలు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని అసలైన శివసేనలో విలీనం అయ్యే అంశాలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**సభ ముందుకు కీలక బిల్లులు:**

ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రప్రభుత్వం పలు బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. గత సమావేశాల్లో తిరస్కరణకు గురైన మహిళా రిజర్వేషన్ అండ్ నియోజకవర్గాల పునర్విభజన (131వ రాజ్యాంగ సవరణ బిల్లు)కు కేంద్రం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మంత్రులు, సీఎంల పదవులపై 130వ రాజ్యాంగ సవరణ బిల్లు.. అంటే తీవ్రమైన నేరారోపణల కేసుల్లో ముఖ్యమంత్రులు, మంత్రులు, లేదా ప్రధానమంత్రి వరుసగా 30 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ లేదా నిర్బంధంలో ఉంటే.. వారు ఆటోమెటిక్‌గా తమ పదవులను కోల్పోయేలా చేసే కీలక బిల్లును కేంద్రం తీసుకురానుంది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వన్ నేషన్ – వన్ ఎలక్షన్ బిల్లు కూడా కేంద్ర ప్రభుత్వ ఎజెండాలో ఉండే అవకాశం ఉంది. FCRA బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు, యాంటీ డోపింగ్ బిల్లులతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే ఆర్డినెన్స్ స్థానంలో కొత్త బిల్లును ప్రవేశపెట్టనున్నారు. కార్పొరేట్ చట్టం, సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్, వేతనాల కోడ్ సెంట్రల్ రూల్స్‌కు సంబంధించిన బిల్లులు కూడా సభ ముందుకు రానున్నాయి.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

**ఈ సీజన్‌లో ఇది ఐదో సారి పెంపు..**

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ ఉల్లికి రూ.1,875 మద్దతు ధరగా చెల్లించేది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, రైతుల పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ధరకు అదనంగా రూ.250 పెంచారు. ఈ ప్రస్తుత మార్కెటింగ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ఉల్లి కొనుగోలు ధరలను పెంచడం ఇది ఐదో సారి కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా రైతుల నుంచి నేరుగా ఈ పెంచిన ధరలకే బఫర్ స్టాక్ సేకరించనున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహిరంగ మార్కెట్‌లో మధ్యవర్తుల దోపిడీ తగ్గి, ఉల్లి రైతులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

# ఫామ్ హౌస్?లోనే కుంగి కృశించి పోవాలి..

(మొదటి పేజీ తరువాయి)

నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పంటలకు గిట్టుబాటు ధర అడిగితే ఖమ్మంలో రైతులకు బేడీలు వేశారు. ప్రశ్నాపత్రాలను పల్లీబఠాణీల్లా అమ్ముకున్నారు. రేషన్ కార్డులు ఇచ్చినందుకు, సన్న బియ్యం ఇచ్చినందుకా? ఉచిత కరెంట్, మహిళలకు ఇచిత బస్సు ప్రయాణం కల్పించినందుకా ఎందుకు ప్రజా పాలన పోవాలని నిలదీశారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో ఎక్కడికక్కడ చర్చ పెట్టాలన్నాం

# రైతు భరోసా స్పీడప్..

(మొదటి పేజీ తరువాయి)

సాగు భూమి కలిగిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని నేరుగా జమ చేసింది. శనివారం ఒక్కరోజే దాదాపు 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7135 కోట్లను ప్రభుత్వం జమ చేయడం విశేషం.కాగా, ఈ ఏడాది జూన్ 30 నుంచి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా విడతల వారీగా ఈ నిధులను రైతుల ఖాతాలకు బదిలీ చేస్తోంది. నిధుల విడుదలలో భాగంగా.. తొలి రోజు రెండు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించారు. ఆ తర్వాత వరుసగా మూడు ఎకరాలు, నాలుగు ఎకరాల భూమి ఉన్న రైతులకు నిధులు వేయగా.. మొన్న (శుక్రవారం) ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు సాయాన్ని అందించారు. తాజాగా శనివారం నాడు ఐదో విడత కింద ఆరు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు కూడా నిధులు విడుదల కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యం: సీతక్క

**స్టార్ త్రినేత్రం, నిజామాబాద్:**



నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కేకే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహభవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు.

# 'మగవాళ్లను చంపేయడం ఎలా?' ఎం 'భార్యను బొందపెట్టడం ఎలా?'..

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని క్రైమ్స్.. సినిమాలనే తలదన్నే రీతిలో జరుగుతున్నాయి. ముఖ్యంగా జీవితాంతం ఒకరికొకరం తోడు నీడగా ఉంటామనే ప్రమాణాలతో ఒక్కటైన భార్యభర్తలు పరాయి సుఖం మోజులోనో, మరో ఇతర కారణాలతోనో నిర్ధాక్షిణ్యంగా చంపేస్తున్నారు. ఇటీవల కాబోయే భర్త కేతన్ అగర్వాల్‌ను సియా గోయల్ అనే యువతి దారుణంగా హతమార్చిన ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన అందరిని ఉలిక్కిపడేలా చేసింది. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో సోషల్ మీడియా వేదికగా మెట్రో రైళ్లలో మొదలైన ఒక 'బుక్ వార్' (పుస్తకాల యుద్ధం) ఇప్పుడు నెటిజన్ల మధ్య హాట్ టాపిక్‌గా మారింది.

**మొన్న 'మగాళ్లను చంపి తప్పించుకోవడం ఎలా?'**

కొద్దిరోజుల క్రితం ఒక యువతి మెట్రో రైలులో ప్రయాణిస్తూ బ్రిటీష్ రచయిత్రి క్యాటీ బ్రెంట్ రాసిన "ఎశీష్ శీ ఖఱశ్రీశ్రీ వీవఅ ఖఅఐ +వ్ౌఖ్ఱఎ ఔఖ్ట్ర ఔ" (మగాళ్లను చంపి తప్పించుకోవడం ఎలా?) అనే నవలను చదువుతూ కనిపించింది. అది కేవలం ఒక సైకలాజికల్ థ్రిల్లర్ ఫిక్షన్ పుస్తకమే అయినప్పటికీ.. దేశంలో భర్తలపై భార్యలు చేస్తున్న దాడుల వార్తల నేపథ్యంలో ఆ ఫోటో కాస్తా విపరీతంగా వైరల్ అయ్యింది. 'సమాజం ఎటు పోతోంది? మెట్రోలో ఇలాంటి పుస్తకాలు చదవడం ఏంటి?' అంటూ పురుషులు, నెటిజన్ల నుంచి ఆందోళన వ్యక్తం అయింది.

**ఇవాళ 'భార్యను బొంద పెట్టడం ఎలా?'**

ఈ వివాదం నడుస్తుండగానే.. మగాళ్లను చంపి తప్పించుకోవడం ఎలా? పుస్తకానికి 'కౌంటర్' ఇచ్చేలా తాజాగా మెట్రోలో మరో దృశ్యం వెలుగు చూసింది. ఒక వ్యక్తి తన చేతిలో "భార్యను బొందపెట్టడం ఎలా? – RGV' అని రాసి ఉన్న ఒక పుస్తకాన్ని పట్టుకుని, ప్రయాణికులందరికీ కనిపించేలా చదవడం ప్రారంభించాడు. ఆ టైటిల్ చూడగానే పక్కనున్న ప్రయాణికులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కొందరు దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఇది కాస్తా క్షణాల్లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. "మగాళ్లను చంపే పుస్తకానికి మొగుళ్ల పర్ఫెక్ట్ రివెంజ్ కౌంటర్" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వాస్తవానికి భార్యను బొందపెట్టడం ఎలా? అనే పేరుతో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గానీ ఇతరులెవరూ ఎలాంటి పుస్తకం రాయలేదు. మార్కెట్లో అసలు అలాంటి పుస్తకమే లేదు. మొన్నటి మెట్రో యువతి తెచ్చిన పుస్తకానికి కౌంటర్ ఇవ్వడం కోసం, సదరు వ్యక్తి ఒక ఫేక్ బుక్ కవర్‌ను (Fake Book Cover) క్రియేట్ చేసి, దానికి RGV పేరు తగిలించి, వినూత్నంగా ప్రింట్ తీసుకుని మెట్రోలోకి తెచ్చినట్లు తెలుస్తోంది.

**ఫన్నీగానే ఉన్నా.. ఆలోచింపజేసే పరిణామాలు**

నెటిజన్లు దీనిని కేవలం 'మీమ్ మెటీరియల్'గా, ఒక ఫన్నీ వార్‌గా చూసి నవ్వుకుంటున్నప్పటికీ, దీని వెనుక ఉన్న సామాజిక కోణం మాత్రం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు భార్యాభర్తల మధ్య గొడవలు హత్యల దాకా దారితీస్తున్న తరుణంలో.. ఇలా బహిరంగ ప్రదేశాలైన మెట్రో రైళ్లలో 'భర్తను చంపడం ఎలా?', 'భార్యను బొందపెట్టడం ఎలా?' అనే శీర్షికలతో పుస్తకాలు (అవి నిజమైనవైనా, నకిలీవైనా) ప్రదర్శితమవ్వడం సమాజంలో మారుతున్న మానసిక పోకడలకు అద్దం పడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. భార్యలు భర్తలను, భర్తలు భార్యలను చంపుకుంటున్న ఘటను పూటకో చోట వెలుగు చూస్తున్న వేళ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ బుక్ వార్ ఏ మలుపు తిరుగుతుందో చూడాలి మరి.

# కవిత 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు బిగ్ షాక్..

(మొదటి పేజీ తరువాయి)

**న్యాయపోరాటం చేస్తాం: కవిత**

ఈసీ నుంచి వచ్చిన 2 అభ్యంతరాలకు కల్వకుంట్ల కవిత స్పందిస్తూ సమాధానం ఇచ్చారు. అయితే ఈసీ కోరినట్లు ప్రత్యామ్నాయంగా కొత్త పేర్లు ఇచ్చే ప్రసక్తే లేదని ఈ విషయంలో న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కవిత తెలిపారు. అయితే బీఆర్ఎస్ ను విభేదించిన కవిత సొంత పార్టీని స్థాపించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న వేళ పార్టీ విషయంలో ఎదురవుతున్న

చిక్కులు కవిత రాజకీయ భవిష్యత్?పై చర్చకు దారి తీస్తోంది. నిజానికి గత ఫిబ్రవరిలో తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను సూచిస్తూ కవిత సీఈసీకి లేఖ రాశారు. ఈ క్రమంలో ఏప్రిల్ 25న మునీరాబాద్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో తమ పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన(౧=ా) అని కవిత అనౌన్స్ చేశారు. జెండాను సైతం ఆవిష్కరించారు.

**మూడు రోజులకే పేరు మార్పు:**

ఆ తర్వాత మూడు రోజులకు ఏప్రిల్ 28న కవిత కొత్త పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన'గా ప్రాథమికంగా గుర్తిస్తూ నెల రోజుల్లోగా అభ్యంతరాలు కోరుతూ పత్రికల్లో నోటిఫికేషన్ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. అయితే కేవలం మూడు రోజుల వ్యవధిలోనే తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ కాస్త తెలంగాణ రక్షణ సేనగా మారడం పెద్ద ఎత్తున చర్చగా మారింది. అయితే తెలంగాణ రక్షణ సేన పేరుతోనే కవిత పోరాటాలు చేస్తున్న క్రమంలో తాజాగా ఈసీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం ప్రత్యామ్నాయ పేర్లు ఎంపిక చేసుకోవాలని సూచించడంతో ఈ పరిణామాలు కవిత పొలిటికల్ కెరీర్?పై ఎలాంటి ప్రభావం చూపబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

# అప్పుల పేరిట కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామా..

## రెండు పార్టీలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

**స్టార్ త్రినేత్రం, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్రంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని, ఏకంగా రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై తీవ్ర భారం మోపారని మండిపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యపు పాలన వల్ల తెలంగాణ భవిష్యత్తులో శ్రీలంక, పాకిస్తాన్ దేశాల తరహాలో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అప్పుల ఊబి నుండీ రాష్ట్రం బయటపడాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు.

**కేంద్ర నిధుల మళ్లింపు..**

గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా కేటాయిస్తుంటే, ఇక్కడి పాలకులు ఆ నిధులను పంచాయతీ ఉద్యోగుల జీతాల కోసం డైవర్ట్ చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర పథకాలపై కోర్టులకు వెళ్లడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "వీబీజీ రామ్ జీ పథకంతో పనిదినాలు పెంచి, శాశ్వత ఆస్తులను సృష్టించడం తప్పా? దీనిపై కోర్టుకు వెళ్లడం ఏంది?" అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఈర్ష్యతోనే ప్రతిపక్షాలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని, మోడీ సంక్షేమ ఫలాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# భట్టి రంకెలు వేస్తే అంకెలు మారవు..

## మాజీమంత్రి హరీష్ రావు కౌంటర్

**స్టార్ త్రినేత్రం, హైదరాబాద్:**



తమ హయాంలో చేసిన అప్పుల గురించి ఎన్నిసార్లు ప్రశ్నించినా ఒకే సమాధానం ఉంటుందని, తమ సమాధానం మారదని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. అప్పులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పేవన్నీ అబద్ధాలని కొట్టిపారేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. అప్పులపై భట్టి విక్రమార్కకు కౌంటరిచ్చారు. అప్పుల గురించి ఆయన చెప్పినవన్నీ అసత్యాలేనని, లేని అప్పుల్ని ఉన్నట్లుగా చూపించారని ఆరోపించారు. భట్టి తీరు చూస్తుంటే డ్యామేజ్ కంట్రోల్ కోసమే మాట్లాడినట్లు కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు పూటకోమాట మాట్లాడుతున్నారని, ఏదైనా ఒక విషయంపై స్టాండ్ తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలిచ్చిందని, వాటిని అమలు చేయలేకనే అప్పులను సాకుగా చూపుతున్నారని ధ్వజమెత్తారు. అప్పులపై తాము ఎప్పుడైనా, ఎక్కడైనా ఒకటే మాట చెబుతున్నామని పునరుద్ఘాటించారు. కార్పొరేషన్లు తీసుకునే అప్పులు మళ్లీ అవే చెల్లిస్తాయని, ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోనే తెలిపిందని గుర్తుచేశారు. అంకెల గారడీతో లేని అప్పులు ఉన్నట్లుగా చూపించే ప్రయత్నం చేశారని, భట్టి రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవని కౌంటరిచ్చారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ హయాంలో చేసిన అప్పును కూడా భట్టి విక్రమార్క.. బీఆర్ఎస్ హయాంలో చేసినట్లు చూపించారని, రాష్ట్ర ఖజానా నుంచి చెల్లించాల్సింది రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని హరీష్ రావు స్పష్టం చేశారు. కోపంతో ఊగిపోయినంత మాత్రాన లెక్కలు మారవన్నారు.

# మహారాష్ట్రలో తెలంగాణ సాహస వీరుడికి జాతీయ పురస్కారం!

## భూక్యా కృష్ణ నాయక్‌కు 'రాష్ట్రీయ ప్రముఖ స్టంట్ కళాకారుడు' అవార్డు

## ఘనంగా సత్కరించిన మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ ప్రముఖులు

## మూఢనమ్మకాలపై సమరం.. సైన్స్ వైపు ప్రజల చైతన్యమే నా ధ్యేయం: కృష్ణ నాయక్







అశ్వారావుపేట( లాతూర్), జులై 5 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి )తెలంగాణ మట్టి బిడ్డ,అశ్వారావుపేట మండలంలో నారంవారిగూడెం గ్రామంలో అసాధారణ ధైర్య సాహసాల ప్రదర్శకుడు భూక్యా కృష్ణ నాయక్ జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు భూక్యా వసంతరావు నాయక్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 1వ తేదీన మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, అహమ్మద్‌పూర్‌లో ఘనంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రంగాలలో దేశవ్యాప్తంగా విశేష ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులను గుర్తించి పురస్కారాలు అందజేసే ఈ వేడుకలో, మన తెలంగాణ వాసి భూక్యా కృష్ణ నాయక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

?ఇప్పటికే రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో తన అసాధారణ స్టంట్స్‌తో ఎన్నో అవార్డులను కొల్లగొట్టిన కృష్ణ నాయక్, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అద్భుతమైన సాహస ప్రదర్శనలు ఇస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం సాహసాలకే పరిమితం కాకుండా, సమాజంలో వేళ్లూనుకుపోయిన మూఢనమ్మకాలను పారద్రోలడానికి సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తున్నారు. యువతలో స్ఫూర్తిని నింపుతూ ఆయన చేస్తున్న మోటివేషన్ కార్యక్రమాలను మహారాష్ట్ర ప్రముఖులు ప్రత్యేకంగా కొనియాడారు.

**ప్రముఖుల చేతుల మీదుగా ఘన సన్మానం,**

ఈ అద్భుత వేడుకలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు మరియు రాజకీయ నాయకులు పూజ్య శ్రీ శేఖర్ మహారాజ్, జిల్లా పరిషత్ చైర్మన్ ధూమాళ్ పండిత్ రావు గారు, బంజారా లిపి రూపకర్త రమావత్ రాజేంద్ర గారు (గుజరాత్ స్క్రిప్ట్), మరియు తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయ్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ గార్ల చేతుల మీదుగా కృష్ణ నాయక్‌కు ఘన సన్మానం జరిగింది. ఆయన సేవలను, అసాధారణ ప్రతిభను అభినందిస్తూ "రాష్ట్రీయ ప్రముఖ స్టంట్ కళాకారుడు" పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించి భారీగా సత్కరించారు.లక్ష్యం పెద్దది.. ఆదరిస్తే గిన్నీస్ రికార్డే ధ్యేయం!ఈ సందర్భంగా అవార్డు గ్రహీత భూక్యా కృష్ణ నాయక్ తన అంతరంగాన్ని పంచుకుంటూ రెండు ముఖ్యమైన విషయాలను వ్యక్తపరిచారు:గిన్నీస్ వరల్డ్ రికార్డే నా లక్ష్యం, "ప్రభుత్వం గానీ, లేదా సమాజంలోని దాతలు గానీ ఎవరైనా ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అద్భుత సాహసాలు ప్రదర్శించి, ప్రతిష్ఠాత్మకమైన 'గిన్నీస్ వరల్డ్ రికార్డ్'ను మన భారతదేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి తీసుకురావడమే నా ప్రధాన లక్ష్యం.సామాజిక చైతన్యమే నా ధ్యేయం, "సమాజంలోని వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజల్లో ఉన్న రకరకాల అనుమానాలను, అపోహలను మరియు మూఢనమ్మకాలను పూర్తిగా తొలగించడమే నా ధ్యేయం. ఇందుకోసం కేవలం మాటలతో కాకుండా, సైన్స్ మరియు నిజాలను దృశ్యరూపంలో (లైవ్ డెమోల ద్వారా) ప్రదర్శించి వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందిస్తాను.తెలంగాణ గడ్డపై పుట్టి, పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం పట్ల బంజారా సమాజంతో పాటు తెలుగు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు.

# ప్రాణ సామానులైన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు సమావేశం

### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు జూలై 04 నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం యందు ఆదివారం సాయంత్రం 3.00 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క వారు హాజరుకానున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నిక కాబడిన అన్ని మండలాల అధ్యక్షులు మాజీ మండల అధ్యక్షులతో పాటుగా అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు , మండల అధ్యక్షులు హాజరు కావాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపేరు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం.

### నేటి తరానికి ఆదర్శప్రాయుడు.



సింగరేణి జులై 4 నిర్భయవార్త రిపోర్టర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పరిపాలనా దక్షుడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పిం చారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన అధికారులు,సిబ్బంది ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో.పద్మ ఎంపీఓ మల్లెల. రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,ఆర్థిక క్రమశిక్షణ,పారదర్శక పరిపాలనకు కొణిజేటి రోశయ్య విశేష ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన ఆయన రాజకీయ జీవితం నిజాయితీ,నిబద్ధత,విలువలతో కూడిన ఆదర్శప్రాయమైనదని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని,నేటి ప్రజాప్రతినిధులు,యువత ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

# ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిడి సూర్యప్రకాష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి




ములుగు జూలై 04 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)మంగపేట మండలంలోని స్థానిక శనివారం పోలీస్ స్టేషన్ నందు ఇటీవల ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిడి సూర్యప్రకాష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపేరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బడిశా ఆదినారాయణ, సీనియర్ నాయకులు వీర్ల సత్యనారాయణ, గంగినేని శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా వాటర్ ప్యూరిఫైయర్ విరాళం.

### రూ.8 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ అందజేత




సింగరేణి జులై 4 నిర్భయవార్త రిపోర్టర్.సింగరేణి మండలం పాటిమీదిగుంపు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామానికి చెందిన గూగులోత్ అనిల్ కుంబ్లే రూ.8,000 విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పాఠశాలలో చదువుతున్న చిన్నారులు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో పొందాలని,ఫ్లోరైడ్ ప్రభావం నుంచి పిల్లలను కాపాడాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఈ వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసినట్లు తెలిపారు.పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమాజంలోని దాతలు కూడా విద్యాసంస్థలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ ...విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరమని,దాత గూగులోత్ అనిల్ కుంబ్లేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరణ తప్పనిసరి:

### డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం






దమ్మాయిగూడ జూలై 04 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: కీసర సర్కిల్ పరిధి దమ్మాయిగూడ వార్డ్ కార్యాలయంలో ఇంటింటికీ చెత్త సేకరణ నిర్వహిస్తున్న ఆటో సిబ్బందితో డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు ప్రతి ఇంటికి తప్పనిసరిగా వెళ్లి చెత్తను సేకరించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా, ఇంటింటికీ చెత్త సేకరణలో లోపాలు జరిగినా సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు పారిశుధ్య సేవలు సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎం డీఈ సంతోష్, శానిటేషన్ సూపర్‌వైజర్ నాయక్, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా ఆశయాలు చిరస్మరణీయం: బండి రమేష్

### ఘనంగా 79వ జయంతి వేడుకలు.. చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



కూకట్‌పల్లి, జూలై 4 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా 79వ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ సమీపంలో శనివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. సమాజ సేవ, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన సాగించిన రాజకీయ ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, నాయకులు గంధం రాజు, రంగమోహన్, కరుణాకర్, భరత్, అరవింద్ రెడ్డి, కిలారు శ్రీనివాస్ బాబు, రాజేష్ గౌడ్, నళినీకాంత్, బాలరాజు, రాము, నవీన్, కామినేని వాసు, వనజ, సుజాత, వాణి, అరుణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

### తెలిపిన మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్



ములుగు జూలై 04 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.జడ్పీటీసీగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన ఎదిగారని కొనియాడారు.ప్రస్తుతం ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసి గిరిజనులు, బలహీన, అణగారిన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రులు అభిప్రాయపడ్డారు.ప్రజా సేవలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు



# 7 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్.

### ఆసక్తికల అభ్యర్థులకు ఉచిత కోచింగ్, వసతులు కల్పిస్తామన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.



ములుగు జూలై 04, (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)తెలంగాణలో పోలీసు, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖల్లో సుమారు 7,000 ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ పోలీసు రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ తెలిపారు.అర్హులైన అధ్యాపకులు, ఫిజికల్ ట్రైనర్లతో ఉచిత వసతి, తరగతులు, శారీరక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. పేద, గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతీ యువకులు, మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల వారు సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కోచింగ్ ప్రారంభ తేదీ, వేదిక తదితర వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## మహనీయుల ఆశయసాధనే నిజమైన నివాళి: బీజేపీ



నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి  భారతీయ జనతా పార్టీ నందిగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి, ప్రజానేత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో బీజేపీ సీనియర్ నాయకుడు బండారు కేదార్నాథ్ శర్మ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం, ధర్మ పరిరక్షణ, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. స్వామి వివేకానంద భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి యువతకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. భారత జాతీయ జెండా రూపకల్పన ద్వారా పింగళి వెంకయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వంగవీటి మోహనరంగా సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధి, సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునగంటి కామేశ్వరరావు, తొర్లికొండ సీతారామయ్య, తుటారి కృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దివి రామాచారి, పులిపాటి లక్ష్మణరావు, ఇరుకుల్ల రాజు, నూతక్కి విజయ్, రమణ, రమాదేవి, డాక్టర్ సత్యనారాయణ, ఆంజనేయులు, కాళేశ్వరరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు రంగా ఆశయాలు చిరస్మరణీయం

### చందర్లపాడులో విగ్రహావిష్కరణ.. నివాళులర్పించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.



చందర్లపాడు, నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి. మాజీ శాసనసభ్యులువంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం చందర్లపాడు టౌన్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా, సామాజిక న్యాయ సాధనకు అంకితభావంతో కృషి చేసిన మహానేతగా వంగవీటి మోహన రంగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ప్రజా నాయకత్వానికి కొత్త దిశను చూపిన ఆయన సేవలు నేటి తరానికి స్ఫూర్తిగానిలుస్తాయని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఆమె అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, సామాజిక సమానత్వమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం పాల్గొన్న నాయకులు.

రైల్వే కోడూరు నియోజకవర్గం, నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట (ఆర్‌ఆర్-2) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ



సభ్యుల ప్రత్యేక చొరవతో నిర్మించిన ఈ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు స్థానిక ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆలయ కమిటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను గ్రామస్తులు, భక్తులు అభినందించారు.

## మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూలై 04 నిర్భయవార్త రిపోర్టర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. శనివారం



ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య  గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. 1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు--భవనాలు, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి, 2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు. రోశయ్య నిరాడంబర జీవన విధానం, పరిపాలనా అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## కాగితాల్లోనే సిహెచ్ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన మహిళా సంఘం నాయకులు

ములుగు జూలై,04 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) రెండున్నర ఏళ్ల క్రితం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలను పీహెచ్సీ నుండి 30 పడకల సిహెచ్ సిగా అప్గ్రేడ్ చేశామని పాలకులు చెబుతున్న సి హెచ్ సి కి సరిపడా వైద్యులను, మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైఫల్యం చెందినట్లు అఖిలభారత మహిళా తంత్ర మహిళా సంఘం నాయకులు ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన



అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలను ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైద్యశాలకు ప్రతిరోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 మందికి పైగా రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. వారికి వైద్య సేవలు అందించడానికి సరిపడా వైద్యులు అందుబాటులో లేరు. ఒక వైద్యుడు తో వైద్య సేవలు అందిస్తున్నారు. మహిళల వైద్య చికిత్స కోసం గైనకాలజిస్ట్ అవసరమున్న ఇప్పటివరకు గైనకాలజిస్టు నియమించలేదు. పిల్లలకు సంబంధించిన వైద్య నిపుణులు అందుబాటులో లేరు. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సమయంలో సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో దూరంలో ఉన్న ములుగు ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేస్తున్నారు దాంతో బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన వస్తుంది. ఎక్సే, ఈసీజీ, వంటి సౌకర్యాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృశ్య డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. దాంతో ప్రభుత్వ వైశాల్లో ఏజెన్సీ ప్రజలకు సరిపడా మందులు, వైద్యులను నియమించాలని లేనిపక్షంలో అఖిలభారత మహిళ తంత్ర మహిళా సంఘం తరఫున పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. బృందంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేంద్ర, నాగలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు సాధన పెల్లి దేవి, మజా సుహాసిని, సునారికాని నిర్మల, నిమ్మకంటి స్రవంతి, సినిగిరి సత్యవతి, పుల్లరి యశోద, కురసం శారద, యాలం నాగమణి, రామోజీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## రంగా జయంతి సందర్భంగా ఘన నివాళులు.

### నందిగామ, చందర్లపాడులో విగ్రహాలకు పూలమాలలు.. అన్నదాన కార్యక్రమంప్రారంభం.

నందిగామ, నిర్భయ వార్త జిల్లా ప్రతినిదివంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన రావు ఆధ్వర్యంలో శనివారం నందిగామ పట్టణంలోని అనాసాగరం, గాంధీ సెంటర్‌లో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాధా--రంగా మిత్రమండలి సభ్యులు, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పారుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్



జగన్మోహనరావుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా జీవితాంతం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందనితెలిపారు. అదే రోజు చందర్లపాడు గ్రామంలో రాధా--రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ మొండితోక జగన్మోహన రావు, వంగవీటి రాధాకృష్ణతో కలిసి పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంగా పేదల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రంగా అందరి అభిమానాన్ని పొందిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాధా--రంగా మిత్రమండలి సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా 79వ జయంతి.

### రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి.



తిరుపతి, నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి. తిరుపతి గాంధీ రోడ్డు నందలి నాలుగు కాళ్ల మండపం వద్ద రాధా రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో  పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా  79వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే  అరణి శ్రీనివాసులు , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు  విచ్చేశారు. మొదటగా వంగవీటి మోహన రంగా చిత్రపటానికి  పుష్పాంజలి ఘటించి అభిమానుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. తరువాత 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆర్ అండ్ శ్రీనివాసులు  మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా  ప్రజల కోసం పుట్టిన వ్యక్తి అని మరియు పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఎంతగానో శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. తర్వాత జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్  మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల పట్టాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నిరాహార దీక్ష చేస్తున్న రంగా ని హతమొందించడం బాధాకరమైన తెలియజేశారు. తర్వాత బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక దమ్మున్న నాయకుడని అలాంటి వ్యక్తి మళ్ళీ పుట్టరని తెలియజేశారు. తర్వాత ఆధారంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా అంటే సేవలకు ఒక బ్రాండ్ అని, ఆయనను చూసి ఎంతో నేర్చుకోవాల్సింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆముదాల వెంకటేష్, బెల్లంకొండ సురేష్, ఈశ్వర్ రెడ్డి, సుబ్బారావు, పొన్నాల చంద్ర, సి కె రవి, రాజేంద్ర, కీర్తన, లక్ష్మి కోకిల, జయంతి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ, విజయవాడ ట్రాఫిక్ కష్టాలకు త్వరలో చెక్.

విజయవాడ, నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి. రైల్వే అధికారులతో కలిసి ప్రతిపాదిత వంతెన ప్రాంతాన్ని  క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే సుజన చౌదరి. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వన్‌టౌన్--టూటౌన్ కనెక్టివిటీకి కీలక ముందడుగు. పూర్తిగా రైల్వే నిధులతో ఆర్ ఓ బీ నిర్మాణానికి ఆమోదం. రానున్న రెండేళ్లలో పూర్తిచేసేలా చర్యలు ఎం ఎల్ ఏ సుజన చౌదరి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఎర్రకట్ట రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. ఎర్రకట్ట--రాజరాజేశ్వరిపేట ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం కాగా, శనివారం పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజన చౌదరి) రైల్వే అధికారులతో కలిసి ప్రతిపాదిత నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కేదారేశ్వరపేట ఫ్రూట్ మార్కెట్, ఎర్రకట్ట ప్రాంతాల్లో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధమైన నేపథ్యంలో రైల్వే అధికారులు ప్రాజెక్టు వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వన్‌టౌన్--టూటౌన్ మధ్య కనెక్టివిటీ సమస్య పరిష్కారానికి ఇది కీలకమన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా నిరంతరం కృషి చేశామని తెలిపారు. రైల్వే శాఖ నుంచి ఆమోదం పొందేందుకు సుమారు ఏడాదిన్నర నుంచి రెండేళ్ల వరకు నిరంతరంగా ఫాలోఅప్ చేసినట్లు చెప్పారు. ఎంపీ కేశినేని శివనాద్ ( చిన్ని) తో పాటు తాను కూడా పలుమార్లు రైల్వే అధికారులను కలిసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా రైల్వే శాఖ నిధులతోనే వంతెన నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన డీపీఆర్ తయారీకి కూడా రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. అన్ని అనుకూలంగా సాగితే వచ్చే రెండేళ్లలో వంతెన నిర్మాణం పూర్తయ్యే అవకాశముందని ఎమ్మెల్యే సుజన చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు. వంతెన అందుబాటులోకి వస్తే వన్‌టౌన్--టూటౌన్ మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని వివరించారు. ఎర్రకట్ట ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్, పైప్‌లైన్ పనులు, వాహనాల రద్దీ కారణంగా ఈ వంతెన నిర్మాణం అత్యవసరమైందని, రెండు దశాబ్దాల క్రితమే నిర్మించాల్సిన ప్రాజెక్టు ఇప్పుడు కార్యరూపం దాల్చడం కూడా పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనాచౌదరి) స్పష్టం చేశారు..

## అల్లూరిసీతారామరాజు ప్రదర్శించిన ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకం



నిర్భయవార్త ప్రతినిధి ,: ఎన్టీఆర్ జిల్లా.విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద, శనివారం ఉదయం అల్లూరి సీతారామరాజు జయంతినిపురస్కరించుకొని కమిషనర్ ధ్యానచంద్ర, సిబ్బందితో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికిపూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా. విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి, దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చినమహానుభావుడని, దేశభక్తి, ధైర్యసాహసాలపరాకాష్ఠగా నిలిచిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమనిపేర్కొన్నారు. నేటి యువత అతని స్ఫూర్తిని అనుసరించి దేశసేవలోకి ముందుకు రావాలని, ప్రజల సేవ చేయడం ద్వారా నిజమైన దేశభక్తిని చాటాలని అన్నారు.అల్లూరి సీతారామరాజు మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగానిలిచిపోయారని, అతని ధైర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయని, అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎ. రవీంద్ర రావు, చీఫ్ ఇంజినీర్ పి. సత్యకుమారి, అకౌంట్ ఆఫీసర్ బి. సత్యనారాయణ మూర్తి, మేనేజర్ ప్రభావతి, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట:చిరమన.

బుచ్చిరెడ్డిపాలెం,నిర్భయవార్త ప్రతినిధి ,:. ప్రభుత్వం దళిత సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అయినప్పటికీ కొందరు వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేస్తూ సమాజంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బుచ్చి మండల జనసేన నాయకుడు చిరుమన సురేష్ విమర్శించారు.శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమి ప్రభుత్వంపై కొందరు మేధావులు, సినీ ప్రముఖులు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని అన్నారు. దళితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయడం లేదన్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో




దళితులకు శాసనసభ, మంత్రివర్గం, పార్లమెంట్‌తో పాటు వివిధ కీలక పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించిందని తెలిపారు. అలాగే దళితుల అభివృద్ధి కోసం అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, స్వయం ఉపాధి ప్రోత్సాహకాలు, గృహ నిర్మాణ పథకాలు, విద్యా ప్రోత్సాహకాలు, దళిత పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, భూహక్కుల పరిరక్షణ, దళిత కాలనీల అభివృద్ధి, సామాజిక భద్రత వంటి పలు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.రాజకీయ లబ్ధి కోసం కుల, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.

## చింతలపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం.

**సహకార వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ..**
**ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**

చందర్లపాడు,నిర్భయవార్త ప్రతినిధి :సహకార వారోత్సవాల్లో భాగంగా చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సహకార సంఘాలను రైతుల ఆర్థికాభివృద్ధికే కాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా ఆరోగ్య సేవల విస్తరణకు వినియోగిస్తున్నామనితెలిపారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒకే వేదికపై వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, మందులు ఉచితంగా అందించడం ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాల్లో భాగమని పేర్కొన్నారు. కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ సహకార వ్యవస్థ ద్వారా రైతులు, గ్రామీణ కుటుంబాల సంక్షేమానికి వివిధ సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలను మరింతవిస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.



## మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ కొణిజేటి రోశయ్య 93వ జయంతిలోపాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

నిర్భయవార్త ప్రతినిధి :ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ.దివంగత మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనమైన స్వర్గీయ కొణిజేటి రోశయ్య 93వ జయంతి వేడుకలు విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని త్రిమూర్తి చౌక్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రోశయ్య విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం




కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణి చేసారు. రోశయ్య. జయంతి, వర్ధంతుల సందర్భంగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలునిర్వహించడం తమకుఆనవాయితీగా వస్తోందని వెలంపల్లి శ్రీనివాసరావుఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు.మాట్లాడుతూ, ఆర్యవైశ్యులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ రోశయ్య ఒక గొప్ప నిదర్శనమని కొనియాడారు. పొట్టి శ్రీరాములు ని, మహాత్మా గాంధీ ని తాము చూడకపోయినా, తమ మధ్యే ఉంటూ ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించిన రోశయ్య ని చూసే భాగ్యం కలిగిందన్నారు. పదవుల వెనుక ఆయన ఎన్నడూ పడలేదని, పదవులే ఆయన వెతుక్కుంటూ వచ్చాయని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు కేవలం రోశయ్య కిమాత్రమే దక్కిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, వివిధ శాఖల మంత్రిగా,ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఇన్ని ఉన్నత పదవులు నిర్వహించినప్పటికీ, తన రాజకీయ జీవితంలో ఎక్కడా చిన్న మచ్చ కూడా లేకుండా నీతి, నిజాయితీలతో రాజకీయం చేసిన మహోన్నత వ్యక్తి రోశయ్యని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మరియు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావుతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సితార సెంటర్ వద్ద వంగవీటిమోహనరంగాకి ఘన నివాళులర్పించిన వంగవీటి రాధాకృష్ణ, ఎమ్మెల్యే సుజనా చౌదరి

నిర్భయవార్త ప్రతినిధి : శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం.మాజీ శాసనసభ్యులుస్వర్గీయ వంగవీటి మోహనరంగా పేదల హృదయాలలో శాశ్వత స్థానాన్ని పొందారని తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. శనివారం విద్యాధరపురం వి.ఎం. రంగా జంక్షన్ సొరంగం డౌన్ వద్ద స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో రంగా 79వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.కాపునాయకులు మైలవరపుదుర్గారావు, మైలవరపు కృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధాకృష్ణ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు. అనంతరం స్థానిక



నాయకులతో కలిసి భారీ కేక్ కోసి స్వర్గీయ మోహనరంగా జయంతి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన నాయకుడు రంగా అని కొనియాడారు. ఆ మహనీయుడికికుమారుడిగా పుట్టడం తన అదృష్టమనిభావోద్వేగానికి లోనయ్యారు. రంగా ఆశయాల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతి అయిన రంగా జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ వి ఎం రంగా చౌక్ లో వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతి, వర్ధంతులను ఘనంగా నిర్వహిస్తున్నట్లుతెలియజేశారు. ఆయన జయంతి సందర్భంగా ఆయన తనయుడు వంగవీటి రాధాకృష్ణ హాజరయ్యి పేదలకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశామని తెలియజేశారు.ఈ వేడుకల్లో ఏపీ పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పంచకర్ల సందీప్, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు తదితరులు రంగా విగ్రహానికినివాళులర్పించారు. కార్యక్రమంలో, సుంకర కృష్ణ, మాజీ కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), గుడివాడ నరేంద్ర రాఘవ, జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్., లింగం శివప్రసాద్, కె.యస్.ఎన్,మూర్తి,అక్కల గాంధీ, ఏలూరు శరత్,,తమ్మినలీలాకుమార్,తో పాటు పెద్ద సంఖ్యలో రంగా అభిమానులు పాల్గొన్నారు.

## ఒంగోలులో నాయి బ్రాహ్మణ వృత్తిదారుడి హత్య.

**పేద కుటుంబం రోడ్డున.**
**ప్రభుత్వ తక్షణ స్పందన అవసరం.**

ఒంగోలు, నిర్భయవార్త ప్రతినిధి :పకాశం జిల్లా ఒంగోలు నగరంలో నాయి బ్రాహ్మణ వృత్తిదారుడు గరిటేపల్లి మహేంద్ర దారుణ హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఉపాధి కోసం ఒంగోలుకు వచ్చి కష్టపడి జీవనం సాగిస్తున్న మహేంద్రను కత్తెరతో పొడిచి హత్య చేయడం సమాజాన్ని కలచివేసే ఘటనగా నిలిచింది. ఈ సంఘటనతో ఒక పేద కుటుంబం తమ జీవనాధారాన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడింది.ఈ ఘటనపై స్పందించిన టీటీడీ పాలకమండలి సభ్యులు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్, ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. బాధిత



కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, సొంత ఇల్లు లేని ఆ కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఈదర శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సేవలందిస్తున్న నాయి బ్రాహ్మణ వృత్తిదారుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ హత్య కేసులో నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాయి బ్రాహ్మణుల సమస్యపై తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వైద్యం శాంతారాం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో నెలకొన్న భయాందోళనలను తొలగించి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఒక వ్యక్తిపై జరిగిన దాడి కేవలం ఒక కుటుంబానికే కాదు, మొత్తం సమాజానికి భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతుందిన్నారు. జీవనోపాధి కోసం కష్టపడే వృత్తిదారులు నిర్భయంగా పనిచేసే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేసారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక, సామాజిక భరోసా అందించడంతో పాటు కేసులో పారదర్శక విచారణ నిర్వహించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుందని పెర్కొన్నారు.

## విట్స్ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలు

**పట్టాలు అందజేసిన మంత్రి ఆనం.**




కావలి, నిర్భయవార్త ప్రతినిధి ,:.కావలి పట్టణంలోని పీబీఆర్ విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో విట్స్ విశ్వవిద్యాలయం రెండో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేసి అభినందనలు తెలిపారు. విద్య అనేది ఉద్యోగం సంపాదించేందుకు మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేయాలనే బాధ్యతను గుర్తు చేసే శక్తి అని పేర్కొన్నారు.గ్రాడ్యుయేషన్ విద్యా ప్రయాణంలో ఒక మైలురాయి మాత్రమేనని, జీవితంలో మరిన్ని విజయాలకు ఇది నాంది కావాలని ఆకాంక్షించారు.సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ కాలంలో విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులు ఆవిష్కరణల దిశగా ఆలోచించి దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణ, కృషి, నిజాయితీ, అంకితభావమే విజయానికి మూల సూత్రాలని పేర్కొన్న మంత్రి, తల్లిదండ్రులు, అధ్యాపకులు అందించిన సహకారాన్ని జీవితాంతం గుర్తుంచుకుని వారి ఆశయాలను నెరవేర్చేలా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## లే--అవుట్లకు డ్రాఫ్ట్ ఆమోదం 15 రోజుల్లోగా అభ్యంతరాలు స్వీకరణ.

బుచ్చిరెడ్డిపాలెం, నిర్భయవార్త ప్రతినిధి :. లే--అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)-2020 కొనసాగింపులో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని మూడు అనధికార లే--అవుట్లకు ఇన్-ప్రిన్సిపల్ లే--అవుట్ ప్లాన్లు సిద్ధం చేసి మున్సిపల్ కమిషనర్ ప్రాథమికంగా ఆమోదించారు. ఈ మేరకు శనివారం మున్సిపాలిటీ పత్రికా ప్రకటన విడుదల చేసింది.ప్రాథమిక రెవెన్యూ రికార్డులు, సంబంధిత ఎఫ్ఎంబీలు అడంగల్స్, లావాదేవీ వివరాలు, బఫర్ జోన్లు, ఐఎల్‌యూవీ నిబంధనల ప్రకారం



రహదారుల విస్తరణ, పార్కుల కేటాయింపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని డ్రాఫ్ట్ లే--అవుట్ నమూనాలను రూపొందించినట్లు అధికారులు తెలిపారు.డ్రాఫ్ట్ ఆమోదం పొందిన లే--అవుట్లలో వావ్వేరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 214-14, 215లో 1.077 ఎకరాల విస్తీర్ణం గల లే--అవుట్, అదే గ్రామంలోని సర్వే నంబర్లు 998, 152, 997, 996 (భాగం)లో 3.35 ఎకరాల విస్తీర్ణం గల లే--అవుట్, అలాగే ఇసకపాలెం సర్వే నంబర్ 301 (భాగం), రేబాల సర్వే నంబర్ 508 (భాగం)లో 1.36 ఎకరాల విస్తీర్ణం గల లే--అవుట్ ఉన్నాయి.ఈ డ్రాఫ్ట్ లే--అవుట్ ప్లాన్లను బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత లే--అవుట్లలోని ప్లాట్ల యజమానులు, స్థానిక ప్రజలు తమకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజులలోపు వ్రాతపూర్వకంగా మున్సిపాలిటీకి సమర్పించాలని కోరారు.నిర్దేశించిన గడువులో ఎటువంటి అభ్యంతరాలు అందకపోతే, ఆయా డ్రాఫ్ట్ లే--అవుట్లను తుది లే--అవుట్లుగా ఖరారు చేస్తామని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కమిషనర్ స్పష్టం చేశారు.

## గ్రామీణ ప్రజల సౌకర్యార్థం 50 సిమెంట్ బెంచీల ఏర్పాటు.

**పట్నం రవీంద్ర బాబు చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం.**

కావలి, నిర్భయవార్త ప్రతినిధి ,:.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పట్నం రవీంద్ర బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కలిగిరి, జలదంకి మండలాల్లోని పలు గ్రామాల్లో మొత్తం 50 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా



పెద్దపాడు, ఎపినాపి, కలిగిరి, కృష్ణారెడ్డి పాలెం, నాగిరెడ్డి పాలెం, గుడ్లదోన ఈస్ట్ గ్రామాలతో పాటు జలదంకి మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ప్రజలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ చీమల తాతయ్య, ఎపినాపి మాజీ సర్పంచ్ వర ప్రసాద్, వేణు, మహేష్, కృష్ణతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ సేవే ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి విద్య, వైద్యం, పేదల సంక్షేమం, గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# బొమ్మలతో బోధన



**పిల్లలకు బొమ్మలంటే ఎంతో ఇష్టం. అలాంటి బొమ్మలతోనే తరగతి గదిలో బోధన ఉంటే వారిలో ఉత్సాహం రెట్టింపవుతుంది. పుస్తకాల్లోని పాఠాలు బొమ్మల రూపంలో కనిపిస్తే సులభంగా అర్థమవడంతో పాటు ఎక్కువకాలం గుర్తుంటాయి. అలాంటి వినూత్న బోధనకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి జడ్పీ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు నిలువెత్తు నిదర్శనం.**

చదువంటే బట్టీ పట్టడం కాదని, పాఠ్యాంశాన్ని అర్థం చేసుకుని అన్వయించుకోవడమే ముఖ్యమనే భావనతో ప్రతి పాఠానికి అవసరమైన పప్పెట్లు, జంతువుల బొమ్మలు, పటాలను స్వయంగా తయారు చేసి బోధిస్తున్నారు. సబ్బులు, సెలైన్ సీసాలు, ట్యూబులు, స్పాంజి, అట్టలు వంటి చౌక వస్తువులతో బోధనోపకరణాలు తయారు చేయడంలో రాజస్థాన్‌లో శిక్షణ పొందారు. ఫింగర్, మౌత్, గ్లోవ్, స్ట్రింగ్, రాడ్ పప్పెట్లతో పాటు మానవ శరీర నిర్మాణం, రక్త ప్రసరణ, నాడీ మండలం, వైరస్‌ల వ్యాప్తి వంటి అంశాలపై విద్యార్థుల చేతనే నమూనాలు తయారు చేయించి పాఠాలు చెప్పిస్తున్నారు. రంగుల కాగితాలు, మట్టి, ఆకులతో



బొమ్మలు, లీఫ్ కార్వింగ్ కళ, బోధనోపకరణాల తయారీలో శిక్షణ ఇస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయులకు కూడా ఈ విధానంపై శిక్షణ అందిస్తున్నారు.

తోలుబొమ్మలాట ప్రదర్శనలు, కార్యశాలల ద్వారా పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, మానవ హక్కులు, బాల్య వివాహాల నివారణ వంటి సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. సరదాగా నేర్చుకున్న పప్పెట్రీ ఆయనకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. బొమ్మలతో క్లిష్టమైన పాఠ్యాంశాలను సులభంగా బోధిస్తూ విద్యార్థుల్లో ఆసక్తి, ఏకాగ్రత, సృజనాత్మకత పెంపొందిస్తున్నారు.

### నిరుపయోగమైన వస్తువులతో...

స్పాంజి, థర్మాకోల్, పాత సబ్బులు, సెలైన్ సీసాలు, ప్లాస్టిక్ ట్యూబులు వంటి వ్యర్థ పదార్థాలతో మానవ శరీర నిర్మాణం, నాడీ వ్యవస్థ, రక్త ప్రసరణ, జంతువుల ఆకృతులను రూపొందించి విద్యార్థులకు వివరిస్తున్నారు. ఈ బోధనా విధానంపై జాతీయస్థాయిలో ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు లీఫ్ కార్వింగ్, సబ్బులు, పుచ్చకాయలపై ప్రముఖుల చిత్రాలను రూపొందించడంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

### జాతీయస్థాయిలో గుర్తింపు

రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా గత దశాబ్దకాలంగా పప్పెట్రీ విద్యావిధానంపై పరిశోధనలు, ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పప్పెట్ ప్రదర్శనల ద్వారా గుర్తింపు పొందిన ఆయనకు 2012లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2019లో రాష్ట్రస్థాయి టీఎల్ఎం ఎక్స్‌పర్ట్ అవార్డు, 2020లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2026లో రెడ్ క్రాస్ పురస్కారం లభించాయి. డ్రాపౌట్స్ తగ్గించేందుకు కృషి చేయడంతో పాటు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, సైకిళ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**- యడవల్లి శ్రీనివాసరావు**

### పిల్లల్లో సృజనాత్మకత

"**పి**ల్లలు పాఠాలను బట్టీ పట్టడం కాదు.. అర్థం చేసుకుని నేర్చుకోవాలి. అదే లక్ష్యంతో బొమ్మలు, పప్పెట్ల ద్వారా బోధిస్తున్నా. దీంతో పాఠ్యాంశంపై ఆసక్తి, ఏకాగ్రత, సృజనాత్మకత పెరుగుతాయి. కొత్త విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస పెంపొందుతుంది. పిల్లలే పప్పెట్లతో పాఠాలు చెప్పే స్థాయికి రావడం నాకు ఎంతో సంతృప్తినిస్తుంది."

**– పిల్లి గోవిందరాజులు,**
**జీవశాస్త్ర ఉపాధ్యాయుడు**



## అభ్యుదయ సాహిత్య స్వరం
# గడ్డం సుశీల



అభ్యుదయ సాహిత్యానికి, మార్క్సిస్టు భావజాలానికి జీవితాంతం అంకితమైన గడ్డం (మిక్కిలినేని) సుశీల శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో కన్నుమూశారు. ఉద్యమ స్ఫూర్తిని, సాహిత్య చైతన్యాన్ని తన జీవితంలో విడదీయరాని భాగంగా మలచుకున్న ఆమె అధ్యాపకురాలిగా, రచయిత్రిగా, సంపాదకురాలిగా, సాహిత్య విమర్శకురాలిగా విశిష్ట సేవలందించారు. మార్క్స్ 'కాపిటల్' గ్రంథాన్ని తెలుగులోకి అనువదించిన మేధావి మిక్కిలినేని అక్కయ్య చౌదరి కుమార్తె అయిన ఆమె, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ తెలుగు అభ్యుదయ సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేశారు.

కృష్ణా జిల్లా పెదమద్దాలి గ్రామంలో జన్మించిన సుశీల బాల్యం నుంచే అభ్యుదయ భావాలతో పెరిగారు. రాజమండ్రి, మంతెన, విజయవాడలలో పాఠశాల విద్య పూర్తిచేసి, విజయవాడ ప్రభుత్వ కళాశాల, ఏలూరు సి.ఆర్. రెడ్డి కళాశాలల్లో ఉన్నత విద్య అభ్యసించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ., గ్రంథాలయ శాస్త్రంలో పట్టాలు పొందిన ఆమె, అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయంలో 'మార్క్సిస్టు దృక్పథంలో మహాప్రస్థానం' అంశంపై ఎం.ఫిల్. పట్టా సాధించారు. విద్యార్థి దశలోనే రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుకుగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ ఎన్నికల్లో విజయం సాధించి, విద్యార్థి ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించారు. ప్రజాస్వామ్య, అభ్యుదయ విలువలను విద్యార్థి ఉద్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం నిజామాబాద్, రామచంద్రపురం, గన్నవరం ప్రభుత్వ కళాశాలల్లో సుమారు మూడున్నర దశాబ్దాలపాటు అధ్యాపకురాలిగా సేవలందించి, అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. తరువాత సాహిత్య వ్యాసంగం కొనసాగించారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌తో ఆమె అనుబంధం నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగింది. 1980లలో సంపాదక మండలి సభ్యురాలిగా పనిచేసిన ఆమె, తరువాత సంపాదకుడు గడ్డం కోటేశ్వరరావుతో కలిసి అనేక విలువైన గ్రంథాల సంపాదకత్వం, పరిష్కరణలో కీలక పాత్ర పోషించారు. మార్క్స్ 'కాపిటల్' తెలుగు అనువాద రూపకల్పనలో, 'ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర (1920–48)' పునర్ముద్రణలో, 'మార్క్స్–ఎంగెల్స్ సంకలిత రచనలు' సంపాదనలో ఆమె విశేష కృషి చేశారు. తండ్రి మిక్కిలినేని అక్కయ్య చౌదరి రచించిన 'కాపిటల్' తెలుగు అనువాదం, 'టాల్‌స్టాయ్ జీవితచరిత్ర' వంటి గ్రంథాల రూపకల్పనలోనూ ఆమె సహకరించారు.

మార్క్సిస్టు దృక్పథంతో సాహిత్య విమర్శను అభివృద్ధి చేయడంలో సుశీల విశిష్ట సేవలందించారు. 'సమకాలీన సమాజం–సందర్భం–సందేశం', 'సమర్థనం', 'మార్క్సిస్టు దృక్పథంలో మహాప్రస్థానం' వంటి రచనలు చేశారు. అనేక నవలలు, కథాసంకలనాలు, అనువాద గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. బోధన, రచన, సంపాదకత్వం, ఉద్యమ జీవితం అనే నాలుగు రంగాల్లోనూ సమానమైన నిబద్ధతతో పనిచేసిన ఆమె, అభ్యుదయ భావాలను కొత్త తరాలకు చేరవేసిన మేధావిగా తెలుగు సాహిత్య చరిత్రలో నిలిచిపోతారు.

# యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి.. ఇవి శరీరంలో ఏం చేస్తాయి.. ఎలా పొందాలి..?

ఎక్కువ కాలం ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. జీవితకాలాన్ని పూర్తిగా నియంత్రించడం మన చేతుల్లో లేకపోయినా, ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం ద్వారా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల శరీర కణాలను రక్షించడంతోపాటు వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే అనేక ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా శరీరంలో వాపులను తగ్గించడం, కణాల పనితీరును మెరుగుపరచడం ద్వారా వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా తోడ్పడే అవకాశం ఉంటుంది.

**నట్స్, పండ్లు, గింజలు..**

డార్క్ చాక్లెట్, దానిమ్మ, గుమ్మడికాయ గింజలు, కొత్తిమీర, బ్లూబెర్రీస్, వివిధ రకాల నట్స్, రాజ్మా, క్రాన్‌బెర్రీస్, గోజీ బెర్రీస్, టమాటాలు వంటి ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వివిధ అవయవాలకు భిన్న రకాలుగా




ప్రయోజనం చేకూరుస్తాయి. బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తే, లైకోపీన్ పురుషుల ప్రోస్టేట్ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఫ్లేవనాయిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. స్పిరులినా రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అలాగే టీ, కాఫీల్లో ఉండే పాలీఫెనాల్స్ కొవ్వుల ఆక్సీకరణను తగ్గించి, శరీరంలో వాపులను నియంత్రించడంలో దోహదపడతాయి. నారింజ, బెర్రీస్ వంటి పండ్లలో విటమిన్ ఎ, సి, ఇ తోపాటు పాలీఫెనాల్స్, సెలీనియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి.

**అల్లం, యాలకులు..**

ఆయుర్వేదం ప్రకారం అల్లం అత్యంత ప్రయోజనకరమైన ఆహార పదార్థాల్లో ఒకటి. ఇందులో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇది తోడ్పడుతుంది. యాలకులు కూడా ఆరోగ్యానికి మేలు చేసే సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. యాలకులతో తయారుచేసిన టీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. శరీర వ్యవస్థలను శుభ్రంగా ఉంచుతుంది. వాము గింజలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే నియాసిన్, థైమాల్ వంటి పదార్థాలు గుండె పనితీరుకు తోడ్పడటంతోపాటు సహజ యాంటీబయోటిక్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి.

**తేనె..**

తేనెను కూడా ఆయుర్వేదంలో అత్యుత్తమ సహజ ఆహార పదార్థంగా పరిగణిస్తారు. ఇందులో ఉండే సహజ ఖనిజాలు, జీవ ఎంజైమ్‌లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడి వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా కొంతవరకు దోహదపడతాయి. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయకారిగా ఉంటాయి గానీ, ఇవి ఏ వ్యాధికీ ప్రత్యామ్నాయ చికిత్స కావు.

# కాల్షియం లోపమే కాదు.. ఈ అలవాట్లు కూడా ఎముకలనుబలహీనపరుస్తాయి!

ఎముకలు బలహీనపడటానికి కాల్షియం లోపం ఒక్కటే కారణం కాదు. వ్యాయామం లేకపోవడం, విటమిన్ డి లోపం, ధూమపానం, మద్యపానం, పోషకాహార లోపం వంటి రోజువారీ అలవాట్లు కూడా ఎముకల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది ఎముకలు బలహీనపడటానికి కాల్షియం లోపమే కారణమని భావిస్తారు. కానీ అది ఒక్కటే కారణం కాదు. నేటి కాలంలో యువత కూడా ఎముకల నొప్పులు, బలహీనత, త్వరగా అలసిపోవడం వంటి




సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి.

**ఎముకలు బలహీనపడటానికి కారణమయ్యే అలవాట్లు**

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయకపోతే ఎముకల సాంద్రత క్రమంగా తగ్గుతుంది. అలాగే ధూమపానం, మద్యం ఎక్కువగా సేవించడం, విటమిన్ డి లోపం, పోషకాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం కూడా ఎముకలను బలహీనపరుస్తాయి. కొన్ని మందులను చాలా కాలం పాటు వాడటం, వయసు పెరగడం వంటి అంశాలు కూడా ఎముకల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.

**ఎముకలు దృఢంగా ఉండాలంటే..**

రోజూ వాకింగ్, జాగింగ్, మెట్లు ఎక్కడం, తేలికపాటి బరువులు ఎత్తడం వంటి వ్యాయామాలు చేస్తే ఎముకలు బలంగా మారుతాయి. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం కూడా చాలా అవసరం. అలాగే రోజూ కొద్దిసేపు ఉదయం లేదా సాయంత్రం ఎండలో గడపడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డి అందుతుంది.

**తీసుకోవాల్సిన ఆహారం**

పాలు, పెరుగు, పనీర్, ఆకుకూరలు, బాదంపప్పు, నువ్వులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తరచూ తీసుకోవాలి. సమతుల్య ఆహారం తినడం, తగినంత నీరు తాగడం, ఎక్కువసేపు ఒకేచోట కూర్చోకుండా ఉండటం కూడా ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి.కాల్షియం లేదా విటమిన్ డి మాత్రలను స్వయంగా వాడకుండా, అవసరమైతే వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలి. దీర్ఘకాలం ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.




## పైరసీలో సినిమా వీక్షణ..
## చట్టాల వైఫల్యమా? నైతిక విలువల లోపమా?!



తమిళ సూపర్ స్టార్, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం –జన నాయగన్– విడుదలకు ముందే లీక్ అవ్వడం, ఆ కాపీని ఏకంగా 1.2 కోట్ల మంది వీక్షించడం చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.తమిళ సూపర్ స్టార్, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం –జన నాయగన్– విడుదలకు ముందే లీక్ అవ్వడం, ఆ కాపీని ఏకంగా 1.2 కోట్ల మంది వీక్షించడం చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఒక అగ్ర హీరో, పైగా రాష్ట్ర ముఖ్యామంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సినిమాకే డిజిటల్ భద్రత కరువైందంటే.. ఇక సామాన్య నిర్మాతల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సైబర్ క్రైమ్ విభాగాలు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా, సాంకేతికతను వాడుకుని ఇలాంటి భారీ పైరసీ నెట్‌వర్క్‌లు యథేచ్ఛగా సాగడం చట్టాల వైఫల్యమా లేక ఉచితంగా కంటెంట్ చూడాలనుకునే ప్రేక్షకుల నైతిక విలువల లోపమా అనే చర్చ ఇండస్ట్రీలో వేడి పెంచుతోంది. చట్టాలు ఎన్ని ఉన్నా, లోపలి వ్యక్తులే (ఇన్‌సైడర్స్) నమ్మకద్రోహానికి పాల్పడుతుండటం డిజిటల్ సెక్యూరిటీలోని అతిపెద్ద లోపాన్ని ఎత్తిచూపుతోంది. అయితే ఇలాంటి లీకేజీల నడుమ కూడా బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టించిన చరిత్ర మన చిత్ర పరిశ్రమకు ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ నటించిన –అత్తారింటికి దారేది– సినిమా విడుదల కంటే ముందే సగం భాగం ఆన్‌లైన్‌లో లీకైంది. చాలా మంది ఆ కాపీని చూసేసినా థియేటర్లలోకి వచ్చాక ఆ చిత్రం ఇండస్ట్రీ హిట్ అయి రికార్డులను తిరగరాసింది. అలాగే విజయ్ దేవరకొండ నటించిన –టాక్సీవాలా– చిత్రాన్ని కూడా విడుదలకు ముందే పూర్తి సినిమాను ఆన్‌లైన్‌లో లీక్ చేశారు. నెగెటివిటీని దాటుకుని థియేటర్లలోకి వచ్చిన ఆ సినిమా సైతం ప్రేక్షకులను మెప్పించి ఘన విజయం సాధించింది.

## సింపుల్ గ్లామ్, స్ట్రాంగ్ ప్రెజెన్స్...
## ఐశ్వర్య రాజేష్ మెరూన్ లుక్ వైరల్!



గత ఏడాది సంక్రాంతికి అనిల్ రావిపూడి, వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టి టాలీవుడ్‌లో ఫుల్ జోష్‌లో ఉంది టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ గత ఏడాది సంక్రాంతికి అనిల్ రావిపూడి, వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టి టాలీవుడ్‌లో ఫుల్ జోష్‌లో ఉంది టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్. కేవలం నటనతోనే కాకుండా, గ్లామర్ అండ్ స్టైలింగ్‌లోనూ తనకు సాటిలేరని నిరూపిస్తూ తాజాగా ఆమె వదిలిన ఒక ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. డీప్ మెరూన్ కలర్ అవుట్‌ఫిట్‌లో ఐశ్వర్య రాజేష్ ఒలికించిన రాయల్ లుక్ మరియు ఆమె కాన్ఫిడెంట్ అటిట్యూడ్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది.మెరూన్ డ్రెస్‌లో మెరిసిపోతున్న ఐశ్వర్య: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో ఐశ్వర్య రాజేష్ వేసుకున్న డీప్ మెరూన్ కలర్ ఇండో–వెస్ట్రన్ ఫ్యూజన్ శారీ నెవర్ బిఫోర్ లుక్‌ని ఇస్తోంది. ఇక హౌస్ ఆఫ్ శ్లోక్ డిజైన్ చేసిన ఈ మోడ్రన్ ప్రీ డ్రేప్డ్ చీరలో ఐశ్వర్య రాజేష్ ఎంతో ఎలిగెంట్‌గా కనిపిస్తోంది. ఇక హై లెగ్ స్లిట్ ఉన్న రూచ్డ్ స్కర్ట్, దానికి మ్యాచింగ్ ప్రిపరేటరీ ట్యూబ్ లేదా కార్సెట్ బ్లౌజ్ ఆమె గ్లామర్‌ని మరింత ఎలివేట్ చేశాయి. సాంప్రదాయానికి మోడ్రన్ టచ్: ఈ అవుట్‌ఫిట్‌కి ప్రధాన ఆకర్షణగా నిలిచింది దాని పల్లు స్టైల్. భుజంపై నుండి కిందకు జాలువారుతున్న లాంగ్ షిఫాన్ జార్జెట్ ఫ్యాబ్రిక్ సాంప్రదాయ పల్లుకి ఒక మోడ్రన్ ట్విస్ట్ ఇచ్చింది. ఇక సెలబ్రిటీ స్టైలిస్ట్ బ్రహ్మమణి నాగ సాయి ఈ లుక్‌ని ఎంతో అద్భుతంగా ప్లాన్ చేయగా, ఫెనిల్ షా తన కెమెరా మాయాజాలంతో డ్రామాటిక్ లైటింగ్‌లో ఐశ్వర్యను ఒక పవర్‌హౌస్ పెర్ఫామర్‌లా బంధించారు. ఫిదా అవుతున్న ఫ్యాన్స్: ఈ ఫోటోలు బయటకు రాగానే సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురుస్తోంది. "సింపుల్ మేకప్, స్ట్రాంగ్ ప్రెజెన్స్... ఐశ్వర్య లుక్ అదిరిపోయింది", యాక్టింగ్‌లోనే కాదు స్టైలింగ్‌లోనూ క్వీన్‌అంటూ అభిమానులు క్రేజీ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఎక్కువ హంగామా లేని సింపుల్ గ్లామ్, కళ్ళలోనే పవర్‌ఫుల్ ఎక్స్‌ప్రెషన్స్ చూపించడంతో ఈ లుక్ మరింత వైరల్ అవుతోంది. వైవిధ్యమైన పాత్రల కేరాఫ్ అడ్రస్: 'కాకా ముట్టై' సినిమాలో ఇద్దరు పిల్లల తల్లిగా నటించి తమిళనాడు స్టేట్ అవార్డ్ అందుకున్న ఐశ్వర్య, ఆ తర్వాత వడ చెన్నై, కనా చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక ది గ్రేట్ ఇండియన్ కిచెన్, ఫర్హానా వంటి లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో భాషతో సంబంధం లేకుండా టాలెంట్ నిరూపించుకుంది. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో 'ఓ సుకుమారి'తో పాటు పలు క్రేజీ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. ఆమె పాజిటివ్ మంత్రాన్ని తన అభిమానులతో పంచుకుంది.. ఇక మనకు అనుకూలంగానే అంతా జరుగుతుందని నమ్మి జీవించాలి అనే నమ్మే ఐశ్వర్య రాజేష్ సినీ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.



## నేచురల్ గ్లామ్ ఓవర్‌లోడ్...
## అనంతికా లేటెస్ట్ ఫోటోలు ట్రెండింగ్!



సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తన సహజమైన నటనతో, క్యూట్ లుక్స్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది యంగ్ బ్యూటీ అనంతికా శనిల్‌కుమార్ సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తన సహజమైన నటనతో, క్యూట్ లుక్స్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది యంగ్ బ్యూటీ అనంతికా శనిల్‌కుమార్. ఇటీవల తెలుగులో వచ్చిన '8 వసంతాలు' సినిమాతో పాటు తమిళ చిత్రం 'పరిమళ అండ్ కో'తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ కేరళ కుట్టి, తాజాగా ప్రకృతి ఒడిలో చేసిన ఒక ఫోటోషూట్ నెట్టింట బాగా ట్రెండ్ అవుతోంది. సాంప్రదాయ ఆలివ్ గ్రీన్ చీరలో, ఎలాంటి హంగామా లేని నేచురల్ గ్లామ్‌తో అనంతికా ఒలికించిన హావభావాలు కుర్రకారు మనసులను దోచుకుంటున్నాయి. ప్రకృతి ఒడిలో అనంతికా సొగసులు: ఈ సరికొత్త ఔట్‌డోర్ ఫోటోషూట్‌లో అనంతికా చుట్టూ పచ్చటి చెట్లు, ప్రకృతి అందాల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. ఇక ఒక అందమైన దారిపై నడుస్తూ, పెదవులపై చెరగని చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు చూసేవారికి ఫుల్ పాజిటివ్ వైబ్స్ ఇస్తున్నాయి. ఈ ఫోటోలలో ఆమె సింప్లిసిటీనే అందరికీ బాగా నచ్చేస్తోంది. ఆలివ్ గ్రీన్ చీరలో మోడ్రన్ టచ్: ఈ షూట్ కోసం అనంతికా ఎంచుకున్న డ్రెస్సింగ్ స్టైల్ చాలా సింపుల్‌గా, క్లాసీగా ఉంది. ఆమె కట్టుకున్న ఆలివ్ గ్రీన్ కలర్ హ్యాండ్లూమ్ లేదా బ్లాక్–ప్రింటెడ్ కాటన్ చీరపై ఉన్న చిన్న చిన్న ఎత్నిక్ డిజైన్లు చాలా బాగున్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా వేసుకున్న ప్లెయిన్ బ్లాక్ స్లీవ్‌లెస్ బ్లౌజ్, డీప్ స్కూప్ నెక్ లైన్ ఆమె లుక్‌కి ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. నో–మేకప్ లుక్.. మురిపిస్తున్న నవ్వు: ఈ ఫోటోషూట్‌కి అసలైన హైలైట్ ఏంటంటే, అనంతికా అసలు భారీ మేకప్ జోలికే వెళ్లలేదు. చాలా మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్‌స్టైల్ మరియు ఎలాంటి భారీ ఆభరణాలు లేకుండా కేవలం చిన్న చిన్న జ్యువెలరీతోనే మెరిసిపోయింది. "అచ్చమైన పల్లెటూరి పిల్లను చూసినట్టు ఉందంటూ" నెటిజన్లు ఈ ఫోటోలకు హార్ట్ ఎమోజీలతో లైకుల వర్షం కురిపిస్తున్నారు.

## మొదటిసారి నా మాతృభాషలో నటిస్తున్నా అనీల్ రావిపూడికి 'కాంచన' నటుడు శ్రీమాన్ థాంక్స్



తెలుగు నేలకి చెంది కోలీవుడ్ లో సెటిల్ అయ్యిన కొంతమంది నటుల్లో ప్రముఖ కమెడియన్ శ్రీమాన్ కూడా ఒకరు. తమిళ్ లో ఎన్నో సినిమాలు తాను కమెడియన్ గా చేశారు. తాను నటించిన ఎన్ని సినిమాలు తెలుగులో డబ్బింగ్ అయినా తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకొని తాను ఎప్పటికీ తెలుగు వాడినే అని చెప్పిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి.అయితే ఇన్నేళ్ల తన సినీ కెరీర్ లో ఇప్పటికొచ్చి ఒక్క తెలుగు సినిమాలో కూడా తాను కనిపించలేదు. ఇది ఒకింత ఆశ్చర్యకరం కాగా దానిని బ్లాక్ బస్టర్ దర్శకుడు అనీల్ రావిపూడి తీర్చేసారని శ్రీమాన్ తనకి స్పెషల్ థాంక్స్ తెలిపారు. మీడియాలో ఓ వీడియో సహా అనీల్ తో కొన్ని ఫోటోలు షేర్ చేసుకొని తన మాతృభాష తెలుగులో మొదటి సినిమా చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నేనే ఒకసారి తెలుగు సినిమాలో నటిస్తున్నానా అని గిచ్చుకున్నాను అని ఆ అవకాశం కల్పించిన అనీల్ రావిపూడి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కాంచన నటుడు తెలిపారు.

## 'ఫౌజీ'పై పెరుగుతున్న ప్రెషర్..
## ప్రభాస్ క్లారిటీ ఇస్తాడా..?

ంబల్ స్టార్ ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' రిలీజ్ డేట్‌పై సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సినిమాను డిసెంబర్ 3న విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి ప్రచారం జరుగుతున్నప్పటికీ, నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నుండి ఎలాంటి అధికారిక క్లారిటీ రాలేదు. దీంతో ఈ సినిమా రిలీజ్ డేట్ పై ప్రెషర్ పెరు గుతుంది.




ముందుగా కుదుర్చుకున్న ఓటిటి ఒప్పందాల ప్రకారం ఈ ఏడాది చివరలోపు సినిమాను రిలీజ్ చేయాల్సి ఉండటంతో, ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొంటూనే దీనిని కూడా వేగంగా పూర్తి చేస్తున్నాడు. ప్రస్తుతం కొన్ని పాటలు, ప్యాచ్ వర్క్ మినహా షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. సరైన టైమింగ్‌లో వస్తే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్', 'పుష్ప 2' రికార్డులను టార్గెట్ చేసే సత్తా ఈ చిత్రానికి ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మరి ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

## ఒక్క లుక్‌తో మ్యాజిక్...
## త్రిష కళ్లలోని ఇంటెన్సిటీకి ఫ్యాన్స్ ఫిదా!

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎంతో కాలంగా స్టార్ హీరోయిన్‌గా తన హవా కొనసాగిస్తోంది 'ఎవర్‌గ్రీన్ బ్యూటీ' త్రిష కృష్ణన్. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎంతో కాలంగా స్టార్ హీరోయిన్‌గా తన హవా కొనసాగిస్తోంది 'ఎవర్‌గ్రీన్ బ్యూటీ' త్రిష కృష్ణన్. నలభై ఏళ్ళు దాటినా ఏమాత్రం తగ్గని గ్లామర్‌తో, బ్యాక్–టు–బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్న ఈ సౌత్ క్వీన్, తాజాగా ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోషూట్ నెట్టింట సెన్సేషన్ సృష్టిస్తోంది. 'మాటల కంటే పవర్‌ఫుల్' అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోలలోని ఆమె ఇంటెన్స్ లుక్‌కి పర్‌ఫెక్ట్‌గా సూట్ అయింది. బ్లాక్ కాంబినేషన్‌లో అదిరిపోయే రాయల్ లుక్: ఈ లేటెస్ట్ ఫోటోషూట్ కోసం త్రిష ఎంచుకున్న కాంబినేషన్ బ్లాక్ అండ్ గోల్డ్. 'చమీ అండ్ పాలక్' బ్రాండ్‌కు చెందిన ఈ హెవీ ఎంబెల్లిష్డ్ నల్లటి దుస్తుల్లో త్రిష ఎంతో విలాసవంతంగా, రాయల్‌గా కనిపిస్తోంది. ఇక సాంప్రదాయానికి మోడ్రన్ టచ్ ఇస్తూ డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్, త్రిష పర్సనాలిటీకి సరిగ్గా సరిపోయింది. స్టైలింగ్ మరియు డిజైన్ ముచ్చట్లు: త్రిష వేసుకున్న మోడ్రన్ స్లీవ్‌లెస్ స్ట్రాప్ బ్లౌజ్‌పై చేసిన గోల్డ్ మరియు మిర్రర్ వర్క్ ఎంబ్రాయిడరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక దీనికి మ్యాచింగ్ చేస్తూ బోర్డర్‌లో సున్నితమైన గోల్డ్ వర్క్ ఉన్న డార్క్ జార్జెట్ సిల్క్ ఫ్యాబ్రిక్ డ్రేప్‌ని స్టైలిస్ట్ ఏకా లఖానీ టీమ్ ఎంతో అద్భుతంగా డిజైన్ చేసింది. ఇక ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఇషాన్ రాజు తన కెమెరాతో త్రిష అందాన్ని మరింతగా ఎలివేట్ చేశారు.త్రిషా కళ్లలోని మ్యాజిక్: ఇక ఫోటోషూట్ అంతటికీ హైలైట్ ఏంటంటే త్రిష ఇచ్చిన పోజ్ మరియు ఆమె కళ్ళలోని ఇంటెన్సిటీ. ఇక ఎలాంటి భారీ ఆభరణాలు లేకుండా కేవలం హెవీ ట్రెడిషనల్ డ్రాప్ ఈరింగ్స్, చేతికి ఒకే ఒక్క మెటాలిక్ బ్రాస్‌లెట్‌తో మెరిసిపోయింది. సౌత్ క్వీన్ అంటే త్రిషానే, ఆ కళ్ళతోనే మాయ చేస్తోంది అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు అదే క్రేజ్: ఇక 1999లో జోడి సినిమాతో కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష, ఆ తర్వాత సామి, గిల్లి, వర్ణం ఆయిరం, మంకథ వంటి బ్లాక్‌బస్టర్లతో స్టార్ హీరోయిన్ అయింది. ఇక ప్రస్తుతం తమిళనాడులో సంచలనాల సెలబ్రిటీగా మారిన త్రిష, సీనియర్ హీరోలందరికీ మోస్ట్ వాంటెడ్ ఆప్షన్‌గా నిలుస్తోంది. ఎందరో వస్తున్నారు పోతున్నారు, కానీ త్రిష క్రేజ్ మాత్రం తగ్గడం లేదు.



'విశ్వంభర'తో గ్రాండ్ రీ–ఎంట్రీ: చాలా రోజుల గ్యాప్ తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. మెగాస్టార్ చిరంజీవి, బింబిసార డైరెక్టర్ వశిష్ట మల్లిడి కాంబినేషన్‌లో వస్తున్న భారీ సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'లో త్రిష 'అవని' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తోంది. ఇక ఈ సినిమాతో తెలుగులో ఆమె మరో సూపర్ హిట్ అందుకోవడం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. కాలాన్ని సైతం వెనక్కి నెడుతూ, తన నటనతో మరియు గ్లామర్‌తో సౌత్ ఇండియాలోనే మోస్ట్ రెస్పెక్టెడ్ హీరోయిన్‌గా నిలిచింది త్రిష. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, ఇలాంటి క్లాసిక్ ఫోటోషూట్స్‌తో తనేంటో నిరూపిస్తూ ఫ్యాన్స్‌కు ట్రీట్ ఇస్తూనే ఉంటుంది. ఆమె డెడికేషన్ రాబోయే తరాల హీరోయిన్లకు ఎప్పటికీ ఒక ఇన్‌స్పిరేషన్..

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197